అగ్రనేత
తెలుగు దిన పత్రిక
TELTEL/2015/66279
రంగారెడ్డి సంపుటి: 10 సంచిక :30 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: శుక్రవారం 28-03-2025 పేజీలు:4 వెల: 2.00

## గ్రామీణ వైద్యుల వ్యాపార దృష్టి

నిజామాబాద్,ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్న ఆర్ఎంపిలు ప్రజల ప్రాణాలదీమదకు తెస్తున్నారు.ప్రాథమిక చికిత్సల వరకు వారు బాగానే పనిచేస్తున్నారు. సకాలంలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడుతున్నారు. అయితే కాసుల కక్కుర్తితో వచ్చీరాని వైద్యం చేయడం, సమీప ఆస్పత్రుకలు బ్రోకర్లుగా మారి పేదలను వంచిస్తున్నారు. ఇలా తమకు తోచిన విధంగా ప్రైవేట్ డాక్టర్లు దందాలకు తెరలేపారు. వేలాది రూపాయలు వైద్యం పేరిట దోచుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మరోవైపు ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెబుతోంది. ఈ దశలో జిల్లాల్లో కూడా ఆస్పత్రుల తీరుపై విమర్శలు వస్తున్నాయి. అక్రమంగా నిర్వహిస్తున్న క్లినిక్‌లపై జిల్లా వైద్యాధికారులు గతంలో ఓమారు మెరుపుదాడులు చేశారు. పలువురు ఆర్ఎంపీలు దవాఖానలు ఏర్పాటు చేసి వైద్యం చేస్తుండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా క్లినిక్‌లను మూసి వేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర



హైదరాబాద్,మార్చి27: డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేయాలన్న కుట్రలో కేంద్రం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఇందుకు దోహదపడుతోందన్నారు. దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, కేవలం రాష్ట్రం యూనిట్‌గా మాత్రమే సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..జనాభా ప్రాతిపదికన నియోజక వర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 శాతం 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడానికి నియోజకవర్గాల పునర్విభజనను కేంద్రం వినియోగించుకుంటోంది. రాజకీయాలకు అతీతంగా దీనిపై ఒకే మాటపై నిలబడి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. అందుకే ఇవాళ సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టాం అని సీఎం పేర్కొన్నారు.డీలిమిటేషన్ వల్ల జనాభా నియంత్రణ శాపం కాకూడదన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదని, ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలన్నారు. పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదని, రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని నియోజకవర్గ పునర్విభజన చేయాలన్నారు. అన్ని పార్టీలతో సంప్రదింపుల తర్వాతనే లోక్‌సభ సీట్ల పునర్విభజన చేయాలని సీఎం పేర్కొన్నారు. పునర్విభజన పారదర్శకంగా జరగాలి. జనాభా నియంత్రణ శాపం కాకూడదు. జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదని అన్నారు.. దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కూడా పునర్విభన 25 ఏండ్లు వాయిదా వేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలనే ఆలోచన సరికాదు. కేంద్రమే నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి అంటున్నారు. కేంద్రానికి తెలంగాణసభ నుండి తీర్మానం చేసి పంపాలని నిర్ణయం తీసుకున్నామని శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం చెడిపోతుందని ఆనాడు ఇందిరా గాంధీ భావించారు. అందుకే చట్టాన్ని సవరించి పునర్విభజన చేశారు. ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన అంశం మళ్లీ చర్చకు రావడంతో దక్షిణాదిలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని సిఎం రేవంత్ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగేలా కేంద్రం వ్యవహరిస్తే ఖచ్చితంగా మనం ఎదుర్కోవాలి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేశాయి. ఇకపోతే ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాలను పునర్విభజన చేయాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మనపై వివక్ష చూపుతోందని 11 ఏళ్లుగా ఈ అంశాన్ని తొక్కిపెట్టిందని అన్నారు. 2026 జనాభా లెక్కింపు తర్వాతే చేపడతామని ఆనాడు పార్లమెంట్లో తాను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. జమ్మూ కాశ్మీర్లో రాజ్యాంగాన్ని సవరించి 2011 జనభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను 83 నుంచి 90కి పెంచారు. సిక్కింలో 2018లో కేబినెట్ రిజల్యూషన్ పాస్ చేసి ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ కొనసాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ప్రజల ముందుంచేందుకే సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టామని సిఎం అన్నారు. రాజకీయాలకు అతీతంగా పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిద్దాం. అవసరమైతే పోరాటబాట పడుదాం. త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, కెకెల ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో సమావేశం నిర్వహిస్తాం. ఈ సమావేశానికి అందరూ రావాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. నిజానికి డీలిమిటేషన్‌పై గందరగోళం నెలకొందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ డీలిమిటేషన్‌పై సమావేశం ఏర్పాటు- చేశామని వివరించారు. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించ బోమని తీర్మానం చేశామని, జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను దివంగత ప్రధాని వాజ్‌పేయీ కూడా వ్యతిరేకించారని గుర్తు చేశారు. డీలిమిటేషన్‌పై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారని, జనాభా నియంత్రణపై కేంద్ర ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలుపాటించాయని, ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించలేదన్నారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అందరూ ఒకే మాటపై ఉండాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలి. అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలి. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలి. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని తీర్మానం చేశారు. జనాభా ఆధారంగా చేసే డీలిమిటేషన్‌ను వాజ్‌పేయీ కూడా వ్యతిరేకించారు. 24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయి. కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు చాలా తక్కువ వస్తున్నాయి. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు మాత్రం కేంద్రం పన్నుల్లో ఎక్కువ వాటా ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు

హైదరాబాద్,మార్చి27: తెలంగాణ అసెంబ్లీలో గురువారం కాగ్ నివేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ. 2,77,690 కోట్లు- కాగా, చేసిన వ్యయం రూ. 2,19,307 కోట్లు-గా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది. గత ఏడాది కాలంలో 200 శాతం ఎఇః పరిధి పెరిగినట్లు- తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ. 2 లక్షల 20 వేల కోట్లని వెల్లడించింది. వేతనాల కోసం రూ. 26,981 కోట్లు- ఖర్చు చేసినట్టు- కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ. 9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ. 779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ. 9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ



ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ. 779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లు-ని స్పష్టం చేసింది. 2023-24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ. 76,776 కోట్లు- చెల్లింపులు జరిగాయని, 11??? పెరుగుదల స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం నిధుల పెంపుదలగా చెప్పింది. 2022-24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ. 53,144 కోట్లు-గా కాగ్ వెల్లడించింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ. 1,11,477 కోట్లు-గా కాగ్ నివేదికలో వెల్లడైంది.

# ఓలా,ఊబెర్,ర్యాపిడోల గుత్తాధిపత్యం



న్యూఢిల్లీ,మార్చి27: ప్రస్తుతం దేశంలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న ఓలా, ఉబెర్, ర్యాపిడో వంటి కంపెనీలకు చెక్ పెట్టేందుకు కేంద్రం సన్నద్ధం అవుతోంది. పబ్లిక్‌ట్రాన్స్ పోర్ట్ కేటగిరీలో సేవలను అందిస్తున్న ఈ కంపెనీలు ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్‌ఆయి. ఆన్‌లైన్ క్యాబ్ బుకింగ్ సేవల వ్యాపారంలో ఇవి గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న సంగతి తెలిసిందే. ఇవి ప్రజల నుంచి అధికంగా రేట్లు- వసూలు చేయటం నుంచి డ్రైవర్లకు తక్కువ చెల్లింపు వరకు అనేక ఆరోపణలను సైతం అందుకుంటు-న్న సంగతి తెలిసిందే. అయితే తాజగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వీటి గుత్తాధిపత్యానికి బ్రేక్ వేసే అతిపెద్ద ప్రకటన గురించి పార్లమెంటుకు వెల్లడించారు. మోదీ సర్కార్ రానున్న కొద్ది నెలల్లో క్యాబ్ సేవలను ఓలా, ఉబెర్ తరహాలోనే స్టార్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తోందని వెల్లడించారు. ఇందుకోసం సహకార టాక్సీ ఎలాట్ ఫారమ్ అందుబాటు-లోకి తీసుకొస్తున్నట్లు- ప్రకటించారు. ప్రజలు తమ టూవీలర్స్, త్రీవీలర్స్, ఆటోలు, కార్లను ఇందులో నమోదు చేసుకోవటం ద్వారా ప్రయోజనం పొందవచ్చని పార్లమెంటు-లో ప్రకటించారు. ఈ సహకార టాక్సీ ఎ÷-లాట్ ఫారమ్ నుంచి వచ్చే లాభాలు నేరుగా రిజిస్టర్ చేసుకున్న డ్రైవర్లకు వెళతాయని ఆయన అన్నారు. ఈ ప్రకటన ప్రైవేటు- సర్వీస్ ప్రొవైడ్లంల్గ÷న ఓలా, ఉబెర్, ర్యాపిడోలకు నిద్రలేకుండా చేస్తోంది. ఇప్పటికే ఓఎన్డీసీ వంటి ఓపెన్ ఫ్లాట్ ఫారమ్ ఆధారంగా బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన మెట్రో నగరాల్లో వివిధ యాప్స్ సదరు దిగ్గజ కంపెనీల పోటీ- ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ రంగంలోకి దిగితే పోటీ- మరింత పెరుగుతుందని తెలుస్తోంది. కానీ ప్రజలకు దీని వల్ల మెరుగైన సేవలు తక్కువ ధరలకు లభించే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. ఇదే క్రమంలో కేంద్రం త్వరలోనే అతిపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీని కూడా సహకార సంఘాల ఆధారంగా స్టార్ట్ చేయాలనే ప్రణాళికలను రచిస్తోందని అమిత్ షా వెల్లడించటం ప్రైవేటు- బీమా కంపెనీలను కుదిపేస్తోంది. ఓలా ఉబెర్ వంటి పెద్ద కార్పొరేట్ల హవాను రెయిడ్ హెయిలింగ్ వ్యాపారంలో నివారించటానికి ప్రయత్నాలు దీనికి ముందు 2017లోనే ఢిల్లీలో స్టార్ట్ అయ్యాయి. ఇందులో భాగంగా ఢిల్లీలోని టాక్సీ డ్రైవర్లు ప్రత్యేకంగా సేవా క్యాబ్ పేరుతో ముందుకొచ్చా రు. ఇదే తరహా చర్యలు కేరళ రాష్ట్రంలోనూ కనిపించాయి. అయితే ఇవి పెద్ద కార్పొరేట్లను ఎదుర్కొని నిలబటంలో సఫలం కాలేకపోయాయి. అయితే కేంద్ర హోం మంత్రి ప్రకటించిన కొత్త యాప్ వీటి ఆధిపత్యాన్ని తట్టు-కుని నిలబడుతుం దా లేక మట్టికరుస్తుందా అనే అంశం వేచి చూడాల్సిన విషయం. అయితే బెంగళూరు కేంద్రంగా స్టార్ట్ అయిన ఓఎన్డీసీ ఫ్లాట్ ఫారమ్ నమ్మ యాత్రి మాత్రం కొచ్చి, కలకత్తా, మైసూరు, హైదరాబాద్ వంటి నగరాలకు విస్తరించి ముందుకు సాగుతోంది.

# రాష్ట్రంలో అసలు లా అండ్ ఆర్డర్ ఉందా ?

హైదరాబాద్: రాష్ట్రంలో అసలు లా అండ్ ఆర్డర్ ఉన్నదా అని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను అక్రమంగా హౌస్ అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి న్యాయవ్యవస్థను అవమానించేలా మాట్లాడారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు తప్పవని స్పష్టం చేశారు. శాసనసభ ఆవరణలోని మీడియా పాయింట్ వద్ద పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడారు. తన పై కోపం ఉంటే తన నియోజకవర్గ రైతులను వేధించొద్దన్నారు. కేసీఆర్ పాలనతో ప్రతి ఎకరాకు నీరు అందిందని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కంపెనీని బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చిన్నచిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తలేరని వెల్లడించారు.తన ఇంటిపైన దాడి చేసిన వారిపై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదన్నారు. ఏడు నెలలైనా ఒక్కరి మీద కూడా యాక్షన్ తీసుకోకపోవడం బాధాకరమన్నారు. నిర్లక్ష్యంవహించిన పోలీసు ఉన్నతాధికారులను సస్పెండ్ చేయాలి. హత్యాయత్నం కేసు నమోదు చేసినా ఇంత వరకు అరెస్టు చేయలేదు. ఫిర్యాదు చేసేందుకు వెళ్తే తనపైనే కేసు పెడతా అని డీసీపీ బెదిరించారని చెప్పారు.సభలో తాము అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోతున్నదని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. కాంగ్రెస్, బీజేపీ మైత్రీ



బంధం సభ సాక్షిగా మరోసారి బయటపడిందని చెప్పారు. కేంద్రం అనుమతులతో కట్టిన ప్రాజెక్టులపై బీజేపీ సభ్యులు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడిన తీరు సిగ్గుచేటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మండిపడ్డారు. భట్టి అహంకారపూరితంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# కేటీఆర్‌పై కేసులు పెట్టడం ఏంటి.. లీకేజీకి కారకులెవ్వరు?




హైదరాబాద్,నల్గొండ జిల్లా నకిరేకల్‌లో పదవ తరగతి పరీక్ష పేపర్ లీకేజీ ఘటన రాజకీయ దుమారం రేపుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి నకిరేకల్ పోలీస్‌స్టేసన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదైంది.పరీక్షలో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్‌కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. కేటీఆర్ ట్వీట్‌పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తాజాగా ఈ ఘటనపై బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాల్సింది పోయి కేటీఆర్ మీదు కేసులు పెట్టడం ఏంటి? అని ప్రశ్నించారు.కొమురం భీం జిల్లా కాగజ్ నగర్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ%ొ% 'నల్గొండ జిల్లా నకిరేకల్‌లో తెలుగు పేపర్ లీకేజీ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరపాలి. రెండవ అంతస్తులోని పేపర్ ఫోటోలు తీసుకోని వెల్తుంటే వ్యవస్థ ఏం చేసింది. పోలీసులు ఉన్నారా?, విద్యాశాఖ అధికారులున్నారా?, నిఘా వ్యవస్థ ఎక్కడికి పోయింది. విద్యావ్యవస్థ చాలా ఘోరంగా ఉంది. విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాల్సింది పోయి కేటీఆర్‌పై కేసులు పెట్టడం ఏంటి?. లీకేజీకి కారకులెవ్వరు?. అక్కడున్న వారికి లీకేజీ వ్యవహారం ఎక్కడ పెద్దగా అవుతుందో అని ఇది డైవర్షన్' అని అన్నారు.'గోడదూకి పోయి ఆవిద్యార్థిని భయపెట్టించి పరీక్ష పత్రాన్ని ఫోటో తీసుకోని పోయారు. విద్యార్థిని ఎందుకు డిబార్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకాక.. మోసం చేయడం, పక్కదోవ పట్టించడం పనిగా పెట్టుకున్నాడు. ఆరు మంది పేపర్ లీకేజీ కోసం పనిచేసారు. వారి కులాలు కేటీఆర్‌కు ఎలా తెలుస్తది. రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. ప్రజల మీద, ప్రతిపక్షాల మీద ప్రతీకార పాలన సాగిస్తున్నారు. అక్రమ కేసులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారు. మీరు పెట్టిన కేసుల ఎఫ్ఐఆర్‌ను కోర్టులు కొట్టేస్తున్నాయి. పోలీసులు బీఎన్ఎస్ యాక్ట్ చదుతున్నారా?.. లేక రేవంత్ రెడ్డి గాంధీ భవన్ నుంచి చెప్పగానే కేసులు పెడుతున్నారా?. ఇంతకీ పోలీసు వ్యవస్థ ఉందా?. ఈ ఘటనపై రేవంత్ రెడ్డి సర్కార్ సమాధానం చెప్పాలి' అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# దేశంలో క్రైస్తవులకు రక్షణ కరువు




హైదరాబాద్,తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవ మత పెద్దలు పాస్టర్ ప్రవీణ్ పగడాల, దళిత క్రైస్తవ అడ్వకేట్ ఇజ్రాయల్ హత్యలపై కావాలనే ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ మండిపడ్డారు. తెలుగు రాష్ట్రాల్లో మైనార్టీ నేతలు అడ్వకేట్ ఇజ్రాయిల్, పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మేడే రాజీవ్ సాగర్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణాన్ని ఏపీలోని ఎన్డీఏ ప్రభుత్వం రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవీణ్ ఒంటి మీద ఎక్కడ యాక్సిడెంట్ గాయాలు కాకుండా ఎవరో హింసించిన విధంగా గాయాలు ఉన్నాయని అయిన కావాలనే అక్కడి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరింస్తుందన్నారు. ఉదయం ఘటన జరిగితే రాత్రి 8.30 వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని వివరించారు. అక్కడి ఎన్డీఏ కూటమి ఎవరీ సంతోషం కోసం క్రైస్తవుల హత్యలను ప్రోత్సాహిస్తున్నారని తెలిపారు. నిష్పాక్షపాతంగా రాజకీయ ఒత్తిడి లేకుండా విచాణ జరగాలని లేదంటే ఏదైనా దర్యాప్తు సంస్థకు ఈ కేసును అప్పగించాలని డిమాండ్ చేశారు. అలాగే దళిత క్రైస్తవుడు అడ్వకేట్ ఇజ్రాయల్ హత్య గావించబడడం బాధాకరమన్నారు. తెలంగాణలో దళిత క్రైస్తవ న్యామవాదికే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇజ్రాయల్ హత్యకు గురైతేనిందితుడి ఇంటి దగ్గర బందోబస్తు పెట్టిన రాష్ట్ర సర్కార్ ఇజ్రాయల్ కుటుంబాన్ని మాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఎన్డీఏ, కాంగ్రెస్ ప్రభుత్వాలు కావాలనే క్రైస్తవుల మీద దాడులకు దిగుతున్న పట్టించుకోవడంలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఉన్న బీజేపీ ఎజెండానే కొనసాగుతుందని తెలిపారు. దేశంలో క్రైస్తవుల హత్యలు నానాటికి పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు నెలల కాలంలో 120 మంది క్రైస్తవులు చనిపోయారని తెలిపారు. అలాగే ఏపీలో 37 మంది మన తెలంగాణలో 25 మంది హత్యకు గురైయ్యారని వివరించారు. ఈ గణాంకాలు చూస్తుంటే దేశంలో క్రైస్తవులకు రక్షణ ఉందా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుందన్నారు. కాబట్టి ఖచ్చితంగా క్రైస్తవ సమాజం ఆలోచన చేయాలని క్రైస్తవులు ఐక్యంగా ఉండి ప్రజల్లో మమేకమైన క్రైస్తవ నాయకులకు అండగా ఉండాలని స్పష్టం చేశారు.తెలంగాణలో క్రైస్తవుల పట్ల వివక్ష కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రివర్గంలో క్రైస్తవులకు చోటు లేదని అలాగే కనీసం చట్టసభల్లో కూడా క్రైస్తవులకు ప్రాతినిధ్యం ఇవ్వడం లేదని తెలిపారు. తెలంగాణలో క్రైస్తవులకు సంబంధించి ఉన్న ఒకేఒక ఆంగ్లో ఇండియన్ ఎమ్మెల్యే పదవి రద్దుకు ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి కారణమన్నారు. ఆంగ్లో ఇండియన్ పదవిని రద్దుచేయాలని కేంద్ర ప్రభుత్వానికి పీసీసీ చీఫ్ గా, ఎంపీగా పలుమార్లు ఫిర్యాదు చేసి బీజేపీ ప్రభుత్వంతో తనకు ఉన్న చనువుతో రద్దు చేయించాడని మండిపడ్డారు. దాని తరువాత తెలంగాణలో క్రైస్తవులకు ప్రాతినిధ్యం కరువైందన్నారు. కులగణనలో సైతం క్రైస్తవ జనాభా చూపించలేదు. అసలు కాంగ్రెస్ పార్టీ కావాలనే క్రైస్తవుల జనాభాను దాచిపెడుతుంది. జనాభా ప్రకారం ఎక్కడ క్రిస్టియన్లు రిజర్వేషన్లు రాజకీయ పదవులు అడుగుతారనే భయంతో బీజేపీతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన లెక్కలు చెప్పలేదన్నారు. ఈ మీడియా సమావేశంలో ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, క్రిస్టియన్ జెఏసీ చైర్మన్ సాల్మోన్ రాజ్, రిటైర్డ్ జడ్జి రాజ్ కుమార్, లీగల్ రైట్ ఆక్టివిస్ట్ జిమ్మీ కిరణ్, క్రిస్టియన్ జెఏసీ ఉపాధ్యక్షులు జి .విద్యా సాగర్, జెఏసీ ట్రెజరరీ కెజె కెన్నెడీ, రోమన్ క్యాథలిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లియో లూయిస్, సీనియర్ హైకోర్టు న్యాయవాది ఎన్ పి రాజు, దళిత క్రైస్తవ ఐక్య వేదిక నాయకులు మోసెస్, సనత్ నగర్ సీఎస్ఐ నాయకులు ప్రణయ్ కుమార్, ఎంబీ చర్చి కౌన్సిల్ మెంబర్ మోజెస్, జెఏసీ సెక్రెటరీ డి రాజేష్ లతో పాటు పలువురు క్రిస్టియన్ నాయకులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

శుక్రవారం 28-03-2025

# పర్యావరణ విధ్వంసం !

దేశంలో ఎండలు ముదరుతున్నాయి. పట్టణాల్లో ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటోంది. గ్రామాల్లోనూ ఎండలు మంటపుట్టిస్తున్నాయి. కోతుల బెడద కారణంగా గ్రామాల్లో ఇంటిముందున్న చెట్లను నరికి వేస్తున్నారు. కోతుల బెడ నుంచి ఇప్పటికి రక్షణకు కార్యాచరణ కానరావడం లేదు. అడవులను వదిలి అవి గ్రామాల్లో తిష్టవేశాయి. ఇక ప్రజలు మొక్కల పెంపకాన్ని వదిలి చల్లదనం కోసం కూలర్లు, ఏసిలు వాడుతున్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ఇదే సందర్భంలో కాలుష్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం. మొక్కలు నాటడం,పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న విషయాలను పక్కన పెట్టారు. ఇదంతా ప్రభుత్వాల పని అన్నట్లుగా ప్రజల భావన ఉంది. అందమైన ఇల్లు కట్టుకుంటున్న వారు సైతం నాలుగు మొక్కలు నాటాలన్న స్పృహ లేకుండా పోతున్నది. మొక్కలు నాటేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలు ఫోటోలకు పోజులిచ్చే కార్యక్రమంగా మారింది. తమ ఇళ్లల్లోనే ఓ మొక్కను నాటి గ్రీన్ ఛాలెంజ్ అంటూ ఇంతకాలం ప్రచారం చేసుకున్నారు. నిజానికి గ్రీన్ ఛాలెంజ్ అంటే గ్రామాల రూపురేఖలు మారాలి. కానీ అలా జరగడం లేదు. హరితహారంలో 200 కోట్లమొక్కలు నాటామిన ఘనంగా చెప్పిఉకున్న బిఆర్ఎస్ పాలకులు వాటి ఆనవాళ్లు ఎక్కడో చూపితే బాగుండేది. అలా జరిగితే కనీస మార్పు వచ్చి ఉండేది. చంద్రబాబు ఉమ్మడి ఎపిలో ఇలాంటి ప్రచారాలే చేసినా ఎక్కడా మొక్కల జాడలేదు. ప్రస్తుత పరిస్తితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పు కోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు పర్యావరణ విధ్వంసానికి కారణ మవుతున్నాయి. వాగులూవంకల జాడలేకుండా పోయింది. కొండలు, గుట్టలను తవ్వేస్తున్నాం. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటిలే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. అంటువ్యాధుల నివారణకు పరిశుభ్రత ముఖ్యమని హెచ్చరి స్తున్నా ప్రజలు చలించడం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకుంటున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికి వేస్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు పలు రాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవు తుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో మన వాతావరణంలో మార్పులు రావడం లేదు. అకాల వర్షాలు..తట్టుకోలేని ఎండలు..తట్టుకోలేని చలిగాలులు మనలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పాలకులకు ఇవేవీ పట్టడం లేదు. ఎందుకంటే ఉన్నన్నాళ్లూ పదవి అనుభవించి.. తదుపరి ఏమైతే మాకేంటన్న ధోరణిలో ఉన్నారు. కోట్లాదిమంది చేస్తున్న విధ్వంసం అంటే ప్లాస్టిక్ వాడిపడేం, చెత్తాచెదారం తీసివేయడం వేలల్లో ఉన్న పారిశుధ్య సిబ్బందికి సాధ్యం కాదు. కనీసం ఇక్కడైనా ప్రజలను కట్టుబాట్లు పెట్టివుంటే బాగుండేది. ప్రజలు పారిశుధ్య పనులు లాంటివి ఎందుకనో చేయడం లేదు. దీంతో కాలుష్యం మళ్లీ పెరుగుతోంది. ఎక్కడిక్కడ చెత్తకుప్పలు పేరుకు పోతున్నాయి. ప్లాస్టిక్ వాడకంతో కాలువల్లో అవన్నీ నిండి మురుగునీటి పారుదల అస్తవ్యస్తంగా తయారయ్యింది. దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ప్రజలు కూడా చెత్తను బయటకు విసిరేసి చోద్యం చూస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యత కాదన్న రీతిలో కాలం గడిపేస్తున్నారు. చెత్త పేరుకుపోయిందని ..అందుకు ప్రభుత్వానిదే బాధ్యతన్నట్లుగా దీరాలు తీస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం లాంటి విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దగా పట్టింపు లేకుండా ఉన్నాయి. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా..భూగర్భ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటికాయేడు దేశంలో ఎండలు మండి పోతున్నాయి. పర్యావరణ విధ్వంసం పై దృష్టి పెట్టకపోవడంతో భానుడు చెలరేగిపోతున్నాడు. ఎండ వేడిమి, వడగాడ్పులతో ప్రజలు అల్లాడి పోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడు చలికాలం వణికిస్తే..ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు మనం చేస్తున్న విధ్వంసం కారణమని గుర్తించడం లేదు. పాలకులతో పాటు.. ప్రజలు కూడా ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగిపోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుం డటంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణశాఖ నిపుణులు చెబుతున్నారు. దీనిని కనీసం కొంతయినా తగ్గించడానికి కొంతమేరకు అయినా పరిసరాల పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలి. ఇందుకోసం నిరంకుశంగా అయినా ప్రభుత్వాలు ప్రజలను హెచ్చరించాలి. ప్రచండ భానుడి ప్రతాపానికి దేశం అల్లాడుతోందని ఊరుకుంటే ఇకముందు కూడా ఇలాగే ఉంటుంది. ప్రధానంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రం అయ్యింది. ఇలాగే మనం ముందుకు సాగితే దేశం ఎడారిగా మారుతుందనడంలో సందేహం లేదు. ఏటా ఎండాకాలం బాధలను వానాకాలంటో గుర్తుంచుకోక పోవడం వల్ల మంచినీటి సమస్యలు పునరావృతం అవుతున్నాయి. తాగునీరు కాదుకదా రోజువారీ వాడకానికి సరిపడా నీటికి కూడా కటకట తప్పడం లేదు. ప్రధాన జలాశయాలు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకుంటు న్నాయి. పాలకులు కూడా కఠినంగా చర్యలు తీసుకుని పర్యావరణ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజులు మరింత భయంకరంగా ఉండడం ఖాయమని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తు న్నారు. కనీసం ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటుతూ పోయినా కొంతయినా ఉపశమనం లభించేది. ప్రభుత్వాలను తిడుతూ కూర్చునే బదులు మన ఇంటినుంచే పరిశుభ్రత అన్నది అలవాటు కావాలి.

# జాతీయ జలవిధానంపై స్పష్టత రావాలి



న్యూఢిల్లీ,వేసవి వస్తోందంటే ఏటా నీటికి కటకటలు తప్పడం లేదు. మంచినీటికి దిక్కు ఉండడం లేదు. గత యేడాది భారీగా వర్షాలు కురిసినా ఇప్పుడు పల్లెలు, పట్టణాల్లో మళ్లీ నీటి కొరతకు సంబంధించిన ఆందోళనలు కానవస్తున్నాయి. నదీజలాల విషయంలో జాతీయ విధానం తీసుకుని రావడంలో పాలకులు విఫలమయ్యారు. దేశంలోని నదీజలాల లభ్యత, పంపకాలను పరిశీలిస్తే జాతీయ జలవిధానం అవసరమన్న విషయాన్ని కేంద్రం గుర్తించడం లేదు. ఈ దేశంలో ఉన్న జలాలపై దేశ ప్రజలందరికి సమాన హక్కులు ఉండాలి. రైతులకు సమాన వాటా రావాలి. ఎగువ రాష్ట్రాలే నీటిని ఒడిసి పట్టుకుని దిగువ రాష్ట్రాలకు మొండిచేయి చూపే విధానం పోవాలి. లేకుంటే భవిష్యత్‌లో మరిన్ని సమస్యలు రాగలవు. అలాగే నీటిని ఒడిసి పట్టే విధానాలు విస్మరించడం వల్ల ఏటా మంచినీటి కొరతలు వేదిస్తున్నాయి. దీంతో సాగు,తాగునీటికి ఏటా కటకట తప్పడం లేదు. జాతీయ జలవిధానం రూపొందించి నదీ జలాల సమగ్ర వినయోగం జరిగివుంటే దేశంలో కరవు తాండవించేది కాదు. ఇప్పటికే కావేరీ జలాల విషయమై కర్ణాటక, తమిళనాడు సిగపట్లు పడుతున్నాయి. ఈ సమస్య రాగానే ఉభయారాష్ట్రాలు భగ్గుమంటున్నాయి. కృష్ణా నదీ జలాల పంపిణీలో ఉభయ తెలుగు రాష్ట్రాలకూ అన్యాయం జరిగింది. కర్నాటక పైన ఆల్మట్టి, నారాయణపూర్ రిజర్వాయర్లు కట్టడంతో కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది. వరదలు వస్తే తప్ప నీరు రాని దుస్థితి ఏర్పడింది. తాజాగా ఇప్పుడు కృష్ణాలో తాగునీటి అసవరాలకు కూడా నీరు అందని దుస్థితి ఏర్పడింది. ఈ రకమైన వివాదాల్ని మున్ముందు నివారించే దిశగా కేంద్రం, ట్రిబ్యునళ్లు సహకరించాలి. తుదితీర్పు వచ్చేలోగా తెలుగు రాష్ట్రాలు సమర్థ వంతమైన వాదనతో తమ న్యాయమైన హక్కుల్ని కాపాడుకోవాల్సిన అవసరముంది. ఇవన్నీ పరిష్కారం కావాల్సిన సమయంలో కేంద్రం కూడా సమభావనతో ఉండాలి. ఆల్మట్టి,నారాయణపూర్‌లను కట్టుకుని నీటిని వాడుకుంటున్న కర్నాటక తీరువల్ల కిందికి చుక్కనీరురాని పరిస్థితి ఏర్పడింది. అందుకే సుప్రీం కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ప్రస్తుతానికి అమల్లో ఉన్న బచావత్ కేటాయింపులను ప్రాజెక్టులవారీగా, రాష్ట్రాల వారీగా పుఃనపంపిణీ చేయాలని ఏపీ, తెలంగాణలు డిమాండ్ చేస్తున్నాయి. కావేరీ విషయంలో ఇదే జరిగింది. ఇప్పుడు కర్నాటక నీటిని అంతా వాడుకుంటే తమిళనాడు గతేం కానుందన్నది అందరికి తెలిసిందే. ఈ దశలో కేంద్రం నదీజలాల పంపిణీని సీరియస్‌గా తీసుకోవాలి. ఇది జాతీయ సమస్యగా చూడాలి. తక్షణ సమస్యగా పరిగణించాలి. కావేరీ, కృష్ణా వివాదాలు ముదరక ముందే ఓ నిర్ణయం తీసుకుని జాతీయ జలవిధానానికి శ్రీకారం చుట్టాలి. భవిష్యత్ యుద్దాలకు అడ్డుకట్ట వేయాలి. తెలంగాణ సిఎం కెసిఆర్ చెప్పినట్లుగా నదీజలాల లభ్యతను దృష్టిలో పెట్టుకుని అనుసంధానానికి పూనుకోవాలి. ఎపిలో పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణాకు తరలించే బృహత్తర పథకం సాగింది. దీంతో ఆ రాష్ట్రంలో కృష్ణాడెల్టాలో సమస్య రాకుండా చూసుకున్నారు. ఇదో ఉదాహరణ మాత్రమే. అలాగే కాళేశ్వరం పూర్తయితే తెలంగాణ కూడా సస్యశ్యామలం కాగలదు. కేంద్రం వీటిని పరిశీలించి జాతీయ జలవిధానం అనుసరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం నిల్వ ఉన్న కృష్ణానీటిని వాడుకునే సందర్భంగా ఇటీవల కృష్ణా యాజమాన్య బోర్డు తీర్పుతో అటు తెలంగాణ, ఇటు ఎపి కొంత అసహనం వ్యక్తం చేశాయి. ఉమ్మడి రాష్ట్రంలో నీరు ఎటు ఎంత పోతున్నదన్న ప్రశ్న ఉత్పన్నం కాలేదు. కానీ విభజన తరవాత ఇప్పుడు లెక్కటు పక్కాగా తీయడంతో తెలంగాణ వాటా దక్కించుకునే స్థితి వచ్చింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన పిమ్మట వెలువడిన ఈ తీర్పు మరింత ఎక్కువ స్థాయిలో రెండు రాష్ట్రాలనూ నష్టపరిచే రీతిలో ఉంది. కొత్త రాష్ట్రం ఏర్పడి, నదీజలాల్లో కొత్త వాటాదారు వచ్చినపుడు నదీ జలాల వాటాదారులందరికీ దామాషాగా తిరిగి తమతమ హక్కు లెంతవరకో పునర్నిర్వచించాల్సి ఉంది. అయితే ఇక్కడ ఆ న్యాయన్ని పాటించకుండా పాత రాష్ట్రంలో ఉన్న వాటాను ఇద్దరు పంచుకోవాలని చెప్పడం సరికాదు. ఎగువ రాష్ట్రాలను విడిచిపెట్టి, దిగువ రాష్ట్రాలను పాత లెక్కల్లోనే తేల్చుకోమనడం అన్యాయం కాక మరోటి కాదు. దీనిని పంచుకోవాల్సి వస్తే ట్రిబ్యునల్ అవసరమే లేదు. వర్షపాతం తగ్గి, నదీజలాల లభ్యతలో కొరత ఉండడం సాధారణంగా మారినప్పుడు అందుకు తగ్గట్టుగా న్యాయంగా, స్పష్టంగా పంపిణీ జరగాల్సిన అవసరాన్ని ట్రిబ్యునల్ గమనంలోకి తీసుకున్నట్టు లేదు. బ్రిజేష్ ట్రిబ్యునల్ లో కౌంటర్ దాఖలు చేయడం ద్వారా కేంద్రం రెండు తెలుగు రాష్ట్రాలకు అన్యాయం చేసింది. ఉమ్మడి ఏపీ విభజనతో నదీ పరీవాహక రాష్ట్రాలుగా ఉన్న మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఏపిలకు సమాన హక్కులు ఉండాలి. నీటి పంపిణీ పంచాయతీ నుంచి మహారాష్ట్ర, కర్నాటకలను ట్రిబ్యునల్ మినహాయించడం సహజ న్యాయ సూత్రాలకు, అంతర్జాతీయ నీటి చట్టాలకు పూర్తి విరుద్ధం. బ్రిజేష్ ట్రిబ్యునల్ అవలంబిస్తున్న ధోరణి, అది చేపట్టిన విచారణ మొదటి నుంచీ ఎగువ రాష్ట్రలకు అనుకూలంగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకంగా సాగింది. మిగులు జలాలపై దిగువ రాష్ట్రమైన ఉమ్మడి ఏపీకి బచావత్ అవార్డు పూర్తి హక్కులు కల్పించగా బ్రిజేష్ ట్రిబ్యునల్ మిగులు జలాల్లో ఎగువ రాష్ట్రాలకు వాటా ఇచ్చి తన అశాస్త్రీయ విధానంతో ఏపీకి తీరని అన్యాయం చేసింది. ఈ అన్యాయంపై ఇంకా పేచీలు కొనసాగుతున్నాయి. నీటి లభ్యత లేని సమయంలో ఎగువ రాష్ట్రాలు తమకు కేటాయించిన నీటిని వాడుకుంటే కిందికి చుక్కరాదు. దిగువ రాష్ట్రం అనివార్యంగా నష్టపోవాల్సిందే. కొత్తగా తెలంగాణ ఏర్పడ్డ కారణంగా ఇప్పుడు నీటిని అన్ని రాష్ట్రాలు సమానంగా పంచుకునేలా తీర్పు ఉండాలి. అప్పుడే న్యాయం జరగగలదు. తెలంగాణ, ఆంధ్ర సమస్యగా ఉద్వేగాలతో ముడిపెట్టకుండా రెండు తెలుగు రాష్ట్రాలు సమన్వయంతో పని చేయాలి.

# పెరుగుతున్న విద్యుత్ వినియోగం

అమరావతి, మంచినీటురు, విద్యుత్ సరఫరా విషయంలో సిఎం చంద్రబాబు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎక్కడా సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. అయితే ఇప్పటికే సమస్యలు ముంచుకొస్తున్నాయి. నానాటికీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా సదరన్ డిస్కం పరిధిలోని ఎనిమిది జిల్లాల్లో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. గతేడాది మార్చితో పోల్చుకుంటే ఈ ఏడాది మార్చిలో యూనిట్లు అధికంగా వినియోగించారు. సదరన్ డిస్కం పరిధిలో కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలు ఉన్నాయి. ఈ ఏడాది మార్చి నుంచే ఉష్ణోగ్రతలు పెరుగుతూ వచ్చాయి. దీంతో ప్రజలు ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వినియోగం పెంచారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టే పనిలో ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ విద్యుత్ వినియోగం పెరిగినందున గ్రామీణ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచకపోతే సరఫరాలో ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని అధికారులు అంటున్నారు. గతంలో ఎన్నడూ ఇంతగా వినియోగంలేదని విద్యుత్ శాఖ గణాంకాలు తెలుపుతున్నాయి. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుదుత్పత్తి, సరఫరా బాగానే ఉన్నా, ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్యను తగినంతగా పెంచుకోకుంటే అవి తరచూ పేలిపోయే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎండ తీవ్రతకు రాష్ట్రం నిప్పులకొలిమిలా మారింది. ఉత్తరాది గాలులతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు వాతావరణం బాగా వేడెక్కింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు తీవ్ర వేడి కొనసాగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బయటకు రావడాని కే భయపడుతున్నారు. కోస్తా, రాయలసీమల్లో కొన్నిచోట్ల 40 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో రెండుమూడు రోజులు ఎండ తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో పొడి వాతావరణం కొనసాగుతుందని పేర్కొంది. సూర్యుడు సెగలు కక్కుతుండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కొద్దిరోజులుగా గరిష్ఠ ఉష్ణోగ్రత నిత్యం 38డిగ్రీలు దాటుతోంది. ఇప్పుడే ఇలా ఉంటే ఇక ఏప్రిల్,మే నెలల్లో ఎలా ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ రోడ్లపై జనసంచారం కనిపించట్లేదు. భూగర్భజలాలు అడుగం టడం, భూతాపం పెరిగిపోవడంతో మంచినీటిసమస్య కూడా అధికం అవుతున్నది. బోర్లువేసి నీటిసమస్య కొంత తగ్గించాలని భావించినా ఎంత లోతుకు తవ్వినా నీళ్లు రాని పరిస్థితులు దాపురించాయి. వేసవి తాపంనుంచి ఉపశమనం పొందేందుకు ప్రభుత్వాలపరంగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. రాష్ట్రంలోని జలాశయాల్లో కూడా నీటివనరులు వేసవి తాపానికి ఆవిరి అవుతున్నాయి. మండుతున్న ఎండలు అటు శారీరక అస్వస్థతలు పెంచడంతో పాటు ప్రజల దాహార్తిని కూడా పెంచుతున్నాయి. ఉష్ణోగ్రత కు పక్షులు, పశువులు అసువులు బాస్తున్నాయి. ఉదయం పదిగంటలు దాటినప్పటినుంచీ రహదారులన్నీ నిర్మానుష్యం గా మారుతున్నాయి. ఉష్ణోగ్రత ప్రభావం, వడగాడ్పులు తీవ్రతరం కావడంతో రాష్ట్రంలో రేడియేషన్ ప్రభావం కూడా పెరుగుతున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఎమ్బీయస్: వినుడు స్టాలిన్ని.. కనుడు పిల్లల్ని

తమిళనాడు: తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ యీ మధ్య ఒక పెళ్లికి వెళ్లి 'పెళ్లి కాగానే పిల్లల్ని కనండి, 16 ఐశ్వర్యాలకు గుర్తుగా 16 మందిని కంటే మరీ మంచిది, వాళ్లకు చక్కని పదహారు అణాల తమిళ పేర్లు పెట్టండి' అంటూ సలహా యిచ్చారు. ఉత్తరాది వాళ్లతో పోటీ పడి పిల్లల్ని కనండి అనే స్లోగన్ అందుకున్నాడాయన. 'ఒంటరిగా మిగలకండి, పెళ్లి లేటు చేసుకోకండి, త్వరగా పెళ్లి చేసుకుని సాంసారిక సుఖాన్ని, తోడులో ఉండే ఆనందాన్ని పొందండి' అనే ప్రబోధం మంచిది. పెళ్లి చేసుకోగానే పిల్లల్ని కనండి అని చెప్పడం కూడా వేస్ట్. 'హేవ్ సెక్స్, నాట్ బేబీస్' అని 1970లలో నినాదంగా ఉండేది. పెళ్లి చేసుకోగానే సరి కాదు, ఒకరితో మరొకరికి ఎడ్జస్ట్ కావడానికి టైము పడుతుంది. ఫర్వాలేదు, యీ బంధం నిలుస్తుంది అనే నమ్మకం కుదిరాకనే యిద్దరూ కలిసి మరొక జీవిని యీ లోకంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తే మంచిది.లేకపోతే అహంకారాలతో వీళ్లిద్దరూ విడిపోతే, ఆ పిల్లల ఎమోషనల్ వాక్యూమ్ మాటేమిటి? 'భార్యాభర్తలు విడిపోవచ్చు కానీ తల్లిదండ్రులు విడిపోకూడదు' అనే సినీ డైలాగులో చాలా గొప్ప సందేశం ఉంది. లేటుగా పెళ్లి చేసుకోవడం, యిప్పటికే లేటయిపోయింది, యింకా లేటైతే డెలివరీ టైములో యిబ్బంది అంటే తొందరపడి పిల్లల్ని కనడానికి ఉపక్రమించడం %-% సరైన పద్ధతి కాదు. పిల్లలంటూ పుట్టుకుని వస్తే యీ రోజుల్లో భార్యాభర్తలిద్దరి కెరియర్లో ఎవరో ఒకరి దానికి ఎంతో కొంతకాలం విఘాతమో, కాస్త వెనక్కి తగ్గడమో తప్పదు. ఇద్దరూ కెరియర్లో దూసుకుపోవాలి, పిల్లలూ సవ్యంగా పెరగాలి అంటే కుదిరే పని కాదు. ఇవన్నీ ఆలోచించకుండా పిల్లల్ని కనండి, కనండి అని నాయకులు నినాదాలిస్తూ ఉంటే ఒళ్లు మండుతుంది.పిల్లలు పుట్టాక వాళ్లకి చక్కని తమిళ పేర్లు కూడా పెట్టాలని స్టాలిన్ సజెషన్. అసలిప్పటికే పిల్లల పేర్లు పెట్టడమనేది చాలా పెద్ద పని అయిపోయింది. పిల్లల పేర్లు సూచించమంటూ నాకు మెయిల్స్ రాసేవాళ్లకి నా వలన కాదని చెప్పి దణ్ణం పెడతాను. ప్రతివాడికీ సృష్టిలో అంతకు ముందు లేని పేరు కావాలి. సరికొత్తగా ఉండాలి. ఎవరూ విని ఉండకూడదు. వాళ్ల తర్వాత వేరెవరూ ఆ పేరు పెట్టకూడదనే దురాశ కూడా ఉంది. సీక్రసీ మేన్‌టేన్ చేయాలి, లేకపోతే బంధువుల్లో, మిత్రబృందంలో ఎవరో ఒకరు దీన్ని ముందే వాడేసుకుని మనకు నావెల్టీ లేకుండా చేస్తారనే భయం ఉంది. పేర్లకి కాస్త ట్రెడిషనల్ లుక్ ఉండాలి కానీ అర్థం గురించి పట్టింపు లేదు. చాలామంది నాకు ఓ పేరు రాసి యిది ఎలా ఉంది? అని అడుగుతారు. దీని అర్థమేమిటి? అని అడిగితే జ్ఞాని, ప్రతిభావంతుడు, సౌందర్యవతి%ొ% యిలా ఏవేవో చెప్పేస్తారు.ఈ అర్థం ఏ నిఘంటువులో చూశారు? సంస్కృత నిఘంటువా? అమర కోశమా? అని అడిగితే 'నెట్‌లో చూశాం, ఎవరో రాశారు' అంటారు. దాని ఆథెంటిసిటీ వీళ్లకు తెలియదు. పిల్లో, పిల్లాడో పుడితే వేలాది రూపాయలు వాళ్ల డ్రస్సు మీద ఖర్చు పెడతారు కదా వందల రూపాయల్లో వచ్చే నిఘంటువు కొని చూడలేరా? అర్థవంతమైన పేరు పెట్టలేరా? అని మందలిస్తాను. వినరు. పిలిచే సౌలభ్యం కూడా చూడరు. కొందరికి ఫారిన్ వాళ్లు పలకగల పేరు కావాలి, మరి కొందరికి పలకడానికి ఎంత క్లిష్టంగా ఉంటే అంత మోజు. పుట్టేది ఆడో, మగో తెలియదు కాబట్టి, రెండు రకాల పేర్లు తయారు చేసి పెట్టుకోవడం మరో కసరత్తు. మనం అన్నిటా అనుకరించే అమెరికా వాళ్లు పిల్లల విషయంలో యింత శషభిషలు పడరు. ఎప్పుడు చూసినా జాన్, విలియమ్స్, డోనాల్డ్, అబ్రహామ్.. యివే పేర్లు తిరుగుతూ ఉంటాయి. మనం మాత్రం గర్భిణి స్త్రీ ఆరోగ్యం కంటె యీ పేర్ల గురించి వర్రీ కావడంలోనే ఎక్కువ సమయం గడుపుతాం.ఇలాటి పరిస్థితుల్లో స్టాలిన్ దానికి తమిళ కోణం కూడా చేర్చాడు. సినిమాల విషయంలో కూడా ఇంగ్లీషు పేర్లు వద్దు, తమిళ పేర్లు అంటూ చావగొడతారు. రోబో అంటే అందరికీ అర్థమయ్యే పేరు. అది కాకుండా మొదటి భాగానికి "యందిరన్" (యంత్రుడు అనే అర్థంలో), రెండో దానికి 2.0 అని పెట్టించారు. "పొన్నియన్ సెల్వన్" అనేది తమిళనాట ప్రసిద్ధి చెందిన పేరు. తమిళ వెర్షన్‌కు ధారాళంగా వాడవచ్చు. తెలుగు, హిందీ వెర్షన్లకు కూడా



అదే పేరెందుకు? "కావేరీ పుత్రుడు", "కావేరీ (లేదా నదీ) పుత్ర్ " అంటే పోలేదా? నోరు తిరగడానికి కష్టమైన పేర్లు పెట్టి సాధించేదేముంది? తమిళ పేర్లు కొన్ని యితరులకు కొరుకుడు పడవు. వాళ్ల లిపికి అక్షరాలు తక్కువ కావడంలో ఒకే అక్షరాన్ని వివిధ శబ్దాలకు వాడడంతో స్పెల్లింగుల్లో తికమకలు వచ్చేసి, ఒక దాని బదులు మరొకటి పలుకుతూంటారు.వాళ్లలో క్రమేపీ మార్పులు వచ్చి, టిపికల్ తమిళ పేర్లు తగ్గించి, మామూలు పేర్ల వైపు పయనిస్తున్న యీ సమయంలో స్టాలిన్ టిపికల్‌వే పెట్టండి అంటూ పిలుపు నిచ్చారు. దానికి ముందు ఆయన తన పేరు గురించి ఆలోచించాల్సింది, స్టాలిన్ అనేది తమిళ పేరా? సరే వాళ్ల నాన్న ఏదో ఆవేశంలో ఆ పేరు పెట్టేశాడనుకుందాం. ఈయన తన కొడుక్కి ఏం పేరు పెట్టాడు? ఉదయనిధి సంస్కృతజన్యం కాదా! తెలుగు కుటుంబానికి చెందిన కరుణానిధి అసలు పేరు దక్షిణామూర్తి. అది దేవుడి పేరనీ, సంస్కృతపు పేరనీ, తన పేరుని కరుణానిధిగా మార్చుకున్నాడు. అదీ సంస్కృతపు పేరే కదా అని తర్వాతి రోజుల్లో అడిగితే 'అది సంస్కృతం అని నాకు తెలియదు, తమిళం అనుకున్నాను' అన్నాడాయన. పొరపాటు తెలుసుకున్నాకైనా పేరు మళ్లీ మార్చుకోలేదు. సినారె ఒకసారి దానిపై 'దానికి తెలుగు పేరు నన్నడిగితే 'జాలి కుప్ప' అని సూచిస్తాను అని చమత్కరించారు. మరి యీ స్టాలిన్‌కు కొడుకు పుట్టేనాటికి ఏది సంస్కృతమో, ఏది తమిళమో ఆ కుటుంబానికి స్పష్టత వచ్చి ఉంటుంది కదా. అయినా తన కొడుక్కి ఉదయనిధి అని పేరు పెట్టాడు. ఆ పదాలు తమిళంలో కూడా ఉన్నాయంటే కుదరదు. టిపికల్ తమిళ పదం అంటే అది యితర భాషల్లో కనబడకూడదు.ఇక పిల్లల సంఖ్య కొస్తే యిద్దర్నే కని, తక్కినవాళ్లందరినీ యిబ్బడిముబ్బడిగా పిల్లల్ని కనమని ప్రబోధమొకటి. ఉదయనిధికీ యిద్దరే పిల్లలు. ఈయన కంటె ఆచంట మల్లన్న అమరావతిలో ఉన్నారు. ఆయనకు ఒకడే కొడుకు. 42 ఏళ్ల ఆ కొడుక్కి యిప్పటివరకు ఒకడే కొడుకు. రాష్ట్రప్రజలను ఎడాపెడా కనేయమని పిలుపు మీద పిలుపు నిచ్చేస్తున్నాడు. పదిహేను రోజుల క్రితం 'పాప్యులేషన్ డైనమిక్స్' సదస్సులో మాట్లాడుతూ 'దక్షిణ భారతంలో అభివృద్ధి మెరుగ్గా ఉన్నా, జననాల రేటు తగ్గిపోతోంది. జనాభా విషయంలో యుపి, బిహార్ మనల్ని కాపాడుతున్నాయి.' అన్నారు. అభివృద్ధిని అనవరతం కలవరించే, అభివృద్ధికి పాంటు, షర్టు వేస్తే నేనే అని చెప్పుకునే చంద్రబాబు నోట యీ మాటలా? హతవిధీ!జనాభా విషయంలో యుపి, బిహార్‌లు మనల్ని కాపాడుతున్నాయా? జనాభా పెంచితే మనల్ని కాపాడినట్లా? ఈ కోణం ఎప్పుడూ వినలేదే! హిందువులు జాగ్రత్తగా కుటుంబాలు పెరగకుండా చూసుకుంటూ ఉంటే ముస్లిములు మాత్రం తెగ కనేస్తూ ఉంటారని హిందుత్వవాదులు యీసడిస్తూ ఉంటారు. చంద్రబాబు నిర్వచనం ప్రకారం అలా కనేసే ముస్లిములు మనల్ని కాపాడుతున్నారని గ్రహించి వారిని సత్కరించాలి. బాబు ఆంధ్ర రాష్ట్రంలో ఆ దిశగా చట్టాలు కూడా మారుస్తున్నారు. ఇద్దరి కంటె ఎక్కువ మంది పిల్లలుంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులని ఉన్న బిల్లును రద్దు చేశారు. 'ఇద్దరి కంటె ఎక్కువ ఉంటనే పోటీకి అర్హులనే చట్టం రావాలి' అని బాబు పిలుపు నిచ్చారు.

# కొలిక్కిరాని ఎంపిక..

హైదరాబాద్,క్లైమాక్స్‌లో ట్విస్టులు..ఎండ్ కార్డ్ పడే సమయంలో కొత్త క్యారెక్టర్ ఎంట్రీ ఇచ్చిన లెవల్‌లో.. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి..పొలిటికల్ పిక్చర్‌ను తలపిస్తోంది. ఆల్మోస్ట్ స్టేట్ చీఫ్ సెలక్షన్ కంప్లీట్ అయిందని..ఏ క్షణమైనా కాషాయ రథసారధి ఎంపికపై ప్రకటన వస్తుందని..రెండు మూడు నెలలుగా ప్రచారం జరుగుతోంది. కానీ బీజేపీ చీఫ్ ఎంపిక ఎటూ తేలడం లేదు. పార్టీలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా నేతలు తీరు ఉండటంతో అందరినీ కలుపుకుపోయే నాయకుడి కోసం అధిష్టానం జల్లెడ పడుతోందట.ఫలానా నాయకుడు రాష్ట్ర అధ్యక్షుడు అవుతారని కచ్చితంగా ముఖ్యనేతలు కూడా చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఇదే కన్ఫ్యూజన్ బీజేపీ హైకామాండ్‌లోనూ నెలకొందట. ఎందుకంటే తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదివిని ఆశిస్తున్నవారి సంఖ్య పెద్దగానే ఉంది.పైగా రోజు రోజుకు ఆశావహులు పెరుగుతూ పోతున్నారు.పార్టీలో పాత నేతలు, కొత్తగా వచ్చిన నేతలు, దూకుడుగా వ్యవహరించే లీడర్స్..ఇలా రకరకాల ఈక్వేషన్స్‌తో ఎవరికి వారే అధ్యక్ష పదవి తమకేనని చెప్పుకుంటున్నారు. అధిష్టానం తమవైపే మొగ్గుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎవరి అనుకూలతలు వాళ్ళు చెప్పుకుంటూ..ఢిల్లీ పెద్దల ఆశీర్వాదం తమకే ఉందని ప్రచారం చేసుకుంటున్నారు. ఇదే ఇప్పుడు బీజేపీ హైకమాండ్‌కు తలనొప్పిగా మారిందట. పార్టీలో గతంలో ఎన్నడూ లేనిది ఇప్పుడు ఈ కొత్త సంప్రదాయం ఏంటని వాపోతున్నారట.

వీళ్ల పేర్లు తెరపైకి..

బీజేపీ స్టేట్ చీఫ్ రేసులో బండి సంజయ్, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావుకు తోడు ఇప్పుడు కొత్తగా రామచందర్ రావు, ఆచారి లాంటి వాళ్ల పేర్లు తెరపైకి వచ్చాయి. ఎవరికి వారు ఆర్ఎస్ఎస్ నేతలతో, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో, కేంద్రమంత్రులతో, బీజేపీ కేంద్ర పెద్దలతో ఉన్న పరిచయాలతో లాబీయింగ్ చేస్తున్నారట. ఈ క్రమంలో పార్టీ అధ్యక్ష పదవి ఫలానా క్వాలిటీస్ ఉన్నవారికే ఇవ్వాలని ఓ వర్గం చెబుతుంటే.. క్వాలిటీస్ కాదు సీనియారిటీ ఇంపార్టెంట్ అన్నది మరొవర్గం వాదనట.ఇలా నేతలు ఎవరికి వారే తమ ప్రాధాన్యతల్ని కొత్త అధ్యక్ష పదవి మీద రుద్దే ప్రయత్నం చేయడంతో అసలేం జరుగుతోందో అర్థంకాని డైలమాలో పడిపోయిందట బీజేపీ హైకమాండ్. ఈ పరిస్థితుల్లో అధ్యక్ష పదవిని ఒకరికిస్తే మరొకరి అసంతృప్తి తప్పదు..ఒక వర్గానికి ఇస్తే మరో వర్గం ఒప్పుకునే పరిస్థితి కనిపించడం లేదు. మరీ ముఖ్యంగా తెలంగాణ బీజేపీ చీఫ్ పదవి రేసులో ఎంపీల పేర్లే వినిపిస్తున్నాయి కాబట్టి ఎంపీల్లో ఎవరికో ఒకరికి ఇచ్చినా చివరికి వాళ్లలో కూడా వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని ఢిల్లీ పెద్దలు ఆందోళన చెందుతున్నారట.బండి సంజయ్‌కి మళ్లీ అవకాశం ఇస్తే ఈటల రాజేందర్ అలకబూనే అవకాశం ఉందని అనుమానిస్తున్నారు.పోనీ ఈటలకు ఛాన్స్ ఇస్తే పార్టీలోని పాతవర్గం అసంతృప్తి చెందుతుందని డౌట్ వ్యక్తం చేస్తున్నారు. ఇలా కొత్తవారికి ఇస్తే పాత వారితో పంచాయతీ.. అలా కాదని పాత వాళ్ళకు ఇస్తే మా సంగతేంటన్నది కొత్త నాయకుల ప్రశ్న. దీంతో అందరి ఆమోదంతో కాకున్నా మెజార్టీ నేతల సమ్మతితో అధ్యక్ష ఎంపికచేద్దామన్నా కమలం పార్టీ హైకమాండ్‌కు ఎటూ పాలుపోవడం లేదట.

ఎవరెవరు నామినేషన్స్ వేస్తారు?

ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో పాటు, ఎవరికి వారి ఎక్స్ పెక్టేషన్స్, లాబీయింగ్‌తో సిచ్యువేషన్ త్రిశంకు స్వర్గంలో పడిపోయిందట. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల అధికారి, కేంద్ర మంత్రి శోభ కరంద్లాజే వారం రోజుల్లో హైదరాబాద్ రానున్నారని తెలుస్తోంది. ఆమె ఇక్కడ సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్స్ తీసుకుంటారని అంటున్నారు. దీంతో ఎవరెవరు నామినేషన్స్ వేస్తారు. ఇంత క్లిష్ట పరిస్థితుల్లో ఎవరికి తెలంగాణ అధ్యక్ష బాధ్యతలు అప్పజెప్పుతారు అన్నది ఉత్కంఠ రేపుతోంది.గతంలో బీజేపీ అధ్యక్ష ఎంపిక అంటే ప్రతీ రెండేళ్లకోసారి మార్చేవారు. ఒక్కోసారి ఒకే నేతను రెండు టర్మ్‌లు కంటిన్యూ చేసేవారు. బండి సంజయ్ అధ్యక్షుడు అయ్యే వరకు కూడా అలాగే ఉండేది. అధిష్టానం ఓ నేత పేరును ప్రకటించేది.

## ఏప్రిల్ నెలాఖరులో ఇంటర్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల పరీక్షలు మంగళవారం (మార్చి 25)తో ముగిశాయి. ప్రధాన సబ్జెక్టు పరీక్షలు మార్చి 20వ తేదీతో మునిసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే జవాబుపత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 5 నుంచి ప్రారంభమవగా మార్చి 25తో అన్ని పరీక్షలు ముగిశాయి. తొలుత కొన్ని ప్రశ్నపత్రాల్లో తప్పులు దొర్లడంతో హల్‌చల్ చేసినా ఆ తర్వాత సజావుగానే పరీక్షలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9,96,971 విద్యార్థులు పరీక్షలు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు రాశారు. వీరిలో ఫస్టియర్‌లో విద్యార్థులు 4,88,448 మంది, సెకండియర్ విద్యార్థులు 5,08,523 మంది ఉన్నారు. ఇక గతంలో ఫెయిలైన విద్యార్థులు 67,735 మంది కూడా ఈసారి పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 1,532 పరీక్ష కేంద్రాల్లో అక్కడక్కడా కొందరు విద్యార్థులు కాపీ కొడుతూ డీబార్ అయినప్పటికీ సింహభాగం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఇక ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19 సెంటర్లల్లో నిర్వహిస్తున్నారు. మార్చి 19 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది. మూల్యాంకనం అనంతరం ఇంటర్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ నెలాఖరులోపు విడుదల చేసే లక్ష్యంతో అధికారులున్నారు. ఏప్రిల్ 29వ తేదీ నుంచి ఈఏపీసెట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అందువల్ల ఆ పరీక్ష ప్రారంభానికి కనీసం రెండు మూడు రోజుల ముందుగానే ఫలితాలను వెల్లడించాలని ఇంటర్ బోర్డు భావిస్తుంది. అంటే ఏప్రిల్ నాలుగో వారంలో ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉంది. గతేడాది మార్చి 19వ తేదీకి పరీక్షలన్నీ పూర్తికాగా, ఏప్రిల్ 24న ఫలితాలు విడుదల చేశారు. ఈసారి కూడా ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు వెల్లడించాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## చిక్కరు..

హైదరాబాద్,ఏపీ రాజకీయ చరిత్రలోనే అత్యంత సంచలనం సృష్టించిన మాజీ ఎంపీ వివేకా హత్య జరిగి ఆరేళ్ల గడిచినా దర్యాప్తులో అతీగతీలేదు. దేశంలోనే అత్యుత్తమ దర్యాప్తు సంస్థ సీబీఐ సైతం ఇప్పటికీ అసలు కుట్రదారులు, సూత్రధారులను నిర్ధారించడంలో మీనమేషాలు లెక్కిస్తోంది. ఇప్పటికీ నాంపల్లి సీబీఐ కోర్టులో కేసు విచారణ ప్రారంభమే కాలేదు. ఈ కేసులో నిందితులు బెయిల్‌పై బయట తిరుగుతుండగా, తండ్రిని చంపిన కిరాతకులను శిక్షించాలని వివేకా కూతురు సునీత ఒంటరి పోరాటం చేస్తున్నారు. కీలక సాక్షులు మాత్రం ఒక్కొక్కరుగా అనుమానాస్పదస్థితిలో మృతి చెందుతున్నారు.

తొలుత గుండెపోటని ప్రచారం

వివేకానందరెడ్డి 2019 మార్చి 14వ తేదీన చాపాడు మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని పులివెందులలోని తన ఇంటికి చేరుకున్నారు. మార్చి 15వ తేదీ తెల్లవారుజాము 5.30కి వివేకా ఇంటికి చేరుకున్న అతని పర్సనల్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి ఎంత ప్రయత్నించినా తలుపులు తెరవకపోవడంతో 6 గంటలకు వివేకానందరెడ్డి భార్య సౌభాగ్యమ్మకు ఫోన్ చేశాడు. ఉదయం 6.30 గంటలకు వెనుక డోర్ తెరచి ఇంట్లోకి వెళ్లి చూడగా రక్తపు మడుగులో వివేకా మృతదేహం కనిపించింది. ఆపైన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని తరలించారు. కుమార్తె డాక్టర్ సునీత కోరిక మేరకు ఆమె వచ్చేవరకూ ఆగి సాయంత్రం 4 గంటలకు డాక్టర్లు, రిమ్స్ వైద్య నిపుణులు పోస్టుమార్టం నిర్వహించారు.

గుండెపోటు మరణమని ప్రచారం..

వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయాడని తొలుత ప్రచారం జరిగింది. కానీచ ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు ఇది సహజ మరణం కాదనీ, హత్యగా నిర్ధారించారు. 15వ తేదీ సాయంత్రం నిర్వహించిన పోస్టుమార్టంలో వివేకానంద రెడ్డి మృతదేహం మీద 7 కత్తిపోట్లు ఉన్నాయనీ, మెడ మీద, వెనుక, చేతి మీద, తొడ మీద బలమైన గాయాలున్నాయనీ తేలింది. ఆ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసు దర్యాప్తునకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటుచేసింది. వివేకా హత్యపై సీబీఐ విచారణ జరపాలని తెలంగాణ హైకోర్టులో అప్పటి వైసీపీ నేత పిటిషన్ వేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వివేకా హత్య కేసు తేల్చేందుకు పోలీసుల ఆధ్వర్యంలో మూడు సిట్‌లు ఏర్పాటు చేసినా కేసులో ఎలాంటి పురోగతి లేదు.

రంగంలోకి కేంద్ర దర్యాప్తు సంస్థ..

వివేకా కుమార్తె సీబీఐ విచారణ కోరుతూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఏపీ సిట్ దర్యాప్తు జరుగుతున్న నేపథ్యంలో తన పిటీషన్‌ను జగన్ మోహన్ రెడ్డి ఉపసంహరించుకున్నారు. ఇక సునీత పిటిషన్‌ను పరిగణలోకి తీసుకుని హైకోర్టు సీబీఐ విచారణకు ఆదేశించింది. రంగంలోకి దిగిన కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) వాచ్‌మన్ రంగన్న వాంగ్మూలంతో ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్‌రెడ్డి, దస్తగిరిని నిందితులుగా గుర్తించింది. వీరందరినీ అరెస్ట్ చేయగా దస్తగిరి అప్రూవర్‌గా మారాడు. ఆయన ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈ కేసులో అసలు కుట్రధారులు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డిని సీబీఐ అరెస్ట్ చేసింది.

నిందితుడిగా ఎంపీ అవినాష్‌రెడ్డి..

కడప ఎంపీగా ఉన్న అవినాష్‌రెడ్డిని కేసులో నిందితుడిగా చేర్చి అరెస్ట్ చేయడానికి యత్నించగా అప్పటి ప్రభుత్వం నుంచి అనేక అడ్డంకులు ఎదురయ్యాయి. ప్రస్తుతానికి ఎర్రగంగిరెడ్డి మినహా మిగిలిన నిందితులంతా బెయిల్‌పై బయటకు వచ్చారు. తండ్రి హత్యపై న్యాయపోరాటం చేస్తున్న సునీతపైనా, సీబీఐ ఎస్పీ రాంసింగ్‌పైనా వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో కేసులు పెట్టడం విశేషం.

## కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

హైదరాబాద్, పది పరీక్షలో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్‌కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. దీంతో కేటీఆర్ ట్వీట్‌పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు ఉగ్గడి శ్రీనివాస్ కూడా సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు. కాగా.. ఈనెల 21న నకిరేకల్‌లో టెన్త్ ఎగ్జామ్ పేపర్ లీకేజ్ ఘటన తీవ్ర కలకలం రేపింది. పరీక్ష ప్రారంభమైన కొద్దిసేపటికే తెలుగు ప్రశ్నాపత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. నల్గొండ జిల్లా నకిరేకల్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రంలోని 8వ నెంబర్ గది నుంచి తెలుగు ప్రశ్నాపత్రం లీకైనట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై వేగంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పేపర్ లీకేజీకి బాధ్యులైన చీఫ్ సూపరింటెండెంట్‌తో పాటు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌ను విధుల నుంచి తొలగించగా.. విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇన్విజిలేటర్‌ను కూడా సస్పెండ్ చేశారు. అంతే కాకుండా ప్రశ్నపత్రం లీకేజ్ అవడానికి ఓ విద్యార్థిని కారణం అంటూ ఆమెను డిబార్ చేశారు.

# ఈ ఆరాధన...దేశానికే ప్రమాదకరం



న్యూఢిల్లీ,2014 నుంచి నరేంద్ర మోడీ భారత ప్రధాన మంత్రిగా వ్యవహరిస్తున్న కాలం స్వీయ ప్రచార రంగస్థలంగా మారింది. అభివృద్ధి, "అచ్ఛే దిన్" వాగ్దానాలతో మొదలైన ఈ ప్రయాణం క్రమంగా వ్యక్తిత్వ పూజగా మారింది. ఆయన రూపం భారత జీవనంలో ప్రతి మూలనూ ఆక్రమించింది. హోర్డింగ్‌లు, రైల్వే స్టేషన్లు, వ్యాక్సిన్ సర్టిఫికెట్లు, సంక్షేమ పథకాల పత్రాలు, సోషల్ మీడియా వేదికలు ఎక్కడ చూసినా మోడీ ముఖం. ఈ సర్వవ్యాప్తి సహజంగా ఏర్పడినది కాదు. ఇది కార్పొరేట్ దిగ్గజాలు, బీజేపీ ఐటీ సెల్‌లు, విధేయ మీడియా వ్యవస్థల ద్వారా రూపొందిన ఉద్దేశపూర్వక వ్యూహం. కానీ ఈ ఆరాధన సంస్కృతి భారత భవిష్యత్తును ప్రమా దంలో పడేస్తోంది. ప్రజాస్వామ్యం పరిశీలనపై వృద్ధి చెందుతుంది, ఆరాధనపై కాదు. సమిష్టి పురోగతిపై, వ్యక్తిగత మహిమపై కాదు.

స్వర్ణాక్షరాల సూట్

మోడీ అధికారంలోకి ఆర్థిక సంస్కరణలు, గుజరాత్ మోడల్, బలమైన జాతీయవాద హామీతో వచ్చారు. కానీ, కాలక్రమేణా ఇది స్వీయ మహిమ వైపు మళ్లింది. 2015లో ఆయన పేరుతో బంగారు అక్షరాలతో కూడిన సూట్ ధరించడం, యోగా దినోత్సవం, గంగా ఆరతి వంటి కార్యక్రమాల్లో మెస్సయ్యలా కనిపించే ఫోటో సెషన్లు దీనికి ఉదాహరణలు.. విదేశీ మీడియా కూడా ఈ ధోరణిని విమర్శించింది. 2023లో బీబీసీ కార్యాలయాలపై దాడులు, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి ఎన్జీఓలను తొలగించడం వంటి సంఘటనలను అసహనం, అధికారవాద ధోరణికి రుజువుగా చూపాయి.

దేవుడే భూమ్మీదికి పంపాడట

2024 ఎన్నికల్లో మోడీ దైవత్వం గరిష్ట స్థాయికి చేరుకుంది. ఒక ఇంటర్వ్యూలో ఆయన తాను జీవశాస్త్రపరంగా జన్మించలేదని, దేవుడు తనను భూమిమీదకు పంపినట్లు చెప్పారు.

ఇటీవల ఒక హిందీ పుస్తకం ఆయన్ని చత్రపతి శివాజీ మహారాజ్‌తో సమానం చేసింది. ఇది మహారాష్ట్రలో తీవ్ర వివాదానికి దారితీసింది. ప్రతి కేంద్ర పథకంపై ఆయన ఫోటో (2021లో కోవిడ్-19 వ్యాక్సిన్ సర్టిఫికెట్లపై కూడా) ప్రదర్శించడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తించింది. భారత చరిత్రలో ఏ ప్రధానమంత్రి చివరకు నెహ్రూ, ఇందిరా గాంధీలు కూడా ఇంతగా తమ ఫోటోలను ప్రదర్శించలేదు.

110 ఇస్లామోఫోబిక్ వ్యాఖ్యలు..

మోడీ మానసిక స్థాయి గురించి ప్రశ్నలు ఉన్నాయి. ఆయన చర్యలు తన వారసత్వంపై మోహంతో, సర్వవ్యాప్తి ద్వారా అమరత్వం సాధించాలనే తపనతో ఉన్నట్లు సూచిస్తాయి. ఆయన ప్రసంగాలు అర్ధసత్యాలు, గొప్ప వాగ్దానాలతో నిండి ఉంటాయి. పేదరికం తొలగిందని చెబుతున్నారు కానీ లక్షలాది మంది ఇంకా దారిద్ర్యంలో ఉన్నారు. హ్యూమన్ రైట్స్ వాచ్ 2024 ఎన్నికల ప్రచారంలో ఆయన చేసిన 110 ఇస్లామోఫోబిక్ వ్యాఖ్యలను గుర్తించింది, ఇది భయాన్ని రేకెత్తించి అధికారాన్ని స్థిరపరచే వ్యూహంగా విమర్శకులు భావిస్తున్నారు. మోడీపై భారత ప్రజల అంధ విశ్వాసం ఆయన ప్రచార యంత్రాంగ సమర్థతను చూపిస్తుంది. కానీ, ఈ ఆరాధన సంస్కృతి భారత భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తోంది. ప్రజా స్వామ్యం పరిశీలనపైనే వృద్ధి చెందుతుంది కానీ ఆరాధనపై కాదు. సమిష్టి పురోగతిపై, వ్యక్తిగత మహిమపై కాదు.

# ప్రజాపాలనలో ఉస్మానియాపై నిర్బంధమా?





హైదరాబాద్,మార్చి 13వ తేదిన ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ పేరుతో ఒక సర్క్యులర్ విడుదల అయ్యింది. యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళనలు, ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించకూడదని, ఆందోళనల పేరుతో యూనివర్సిటీ నిర్వహణకు ఆటంకం కల్గిస్తున్నారని ఈ చర్యలను నిషేధిస్తూ సర్క్యులర్ జారీ చేశారు. ఇందులో అనుమతి లేకుండా యూనివర్సిటీలోకి చొరబడటం, యూనివర్సిటీ అధికారులు, సిబ్బందికి వ్యతిరేకంగా నినాదాలు ఇవ్వడం, ధర్నాలు, ప్రదర్శనలు, ఆందోళనలు వంటివి చేయకూడదని నిర్దేశించారు. ఒకవేళ ఈ చర్యలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ఆ తర్వాతే రిజిస్ట్రార్, ఇతర అధికారుల దగ్గరకు రావాలని సర్క్యులర్‌లో పొందుపర్చారు. ఇది పూర్తిగా అప్రజాస్వామికం, రాజ్యాంగ విరుద్ధమైంది. దీనిని నియంతృత్వ చర్యగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఉస్మానియా యూనివర్సిటీకి వందేళ్లకు పైగా చరిత్ర ఉంది. ఈ వందేళ్ల చరిత్రలో ఎన్నో ప్రజా, విద్యార్థి ఉద్యమాలకు యూనివర్సిటీ చూసింది. ప్రజా వ్యతిరేక పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను యూనివర్సిటీ విద్యార్థులు నిర్వహించారు. 1938లో స్టేట్ కాంగ్రెస్ వందేమాతరం గీతలాపన చేయాలనే పిలుపును ఇచ్చింది. దీంతో విద్యార్థులు గేయాలపన చేస్తే వారిని సస్పెండ్ చేశారు. సస్పెండైన విద్యార్థులకు మద్దతుగా సమ్మె నిర్వహించిన చరిత్ర ఉస్మానియాది. దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు ఉస్మానియా చైతన్యం ఎలాంటిదో, తెలంగాణ చరిత్రలో అనేక కీలకమైన పరిణామాలకు ఉస్మానియా విద్యార్థుల చైతన్యమే కారణమని చెప్పవచ్చు.ఏ పాలకులైతే ప్రజావ్యతిరేకత విధానాలను అవలంభిస్తున్నారో, అటువంటి వారికి వ్యతిరేకంగా ఉస్మానియా నిరంతరం పోరాడుతూనే ఉంది. అటువంటి యూనివర్సిటీలో రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తు, యూనివర్సిటీ స్వతంత్రను దెబ్బతీసే విధంగా ఆంక్షలు విధిస్తూ సర్క్యులర్ విడుదల చేశారు.గత బిఆర్ఎస్ పాలనలో నిర్బంధాలు, నియంతృత్వం, పెరిగిందని, ప్రజాస్వామ్యం అపహాస్యమయిందని రేవంత్ గగ్గోలు పెట్టారు. తన ఎన్నికల ప్రసంగాల్లో, కార్యక్రమాలల్లో మేం ఆరు గ్యారంటీలను ఇచ్చాం ఏడవ గ్యారెంటీ ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని ప్రకటించారు. హక్కులను, రాజ్యాంగాన్ని కాపాడతామని చెప్పారు. కానీ పాలనలో వాటికి భిన్నంగా పరిపాలన చేస్తున్నారు.ప్రజలు, విద్యార్థులు తమ అసమ్మతిని, నిరసనను ప్రకటించడానికి ధర్నాలు, ఆందోళనలలాంటివి చేసుకునే హక్కులను రాజ్యాంగం కల్పించింది. కానీ రాజ్యాంగ హక్కుకు భిన్నంగా ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు వ్యవరిస్తున్నారు. 1969 తొలి తెలంగాణ ఉద్యమం, 2009లో మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా ఇలాంటి సర్క్యులర్‌ను విడుదల చేయలేదు. నాడు ముళ్ళకంచెలు, గేట్లను మూసి, బారికేడ్లతో ఆంక్షలు విధించారు. కానీ, ఏనాడూ ప్రజాస్వామిక హక్కులను కాలరాసింది లేదు.యూనివర్సిటీలో అనేక ఆంక్షలు పెట్టిన అధికారులు, అవన్నీ ప్రభుత్వానికి తెలియకుండానే సర్క్యులర్‌ను విడుదల చేశారా? అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకులు అడిగినా కూడా అధికార పార్టీ నేతలు కనీసం స్పందించలేదు. రాజ్యాంగ హక్కులను హరించే కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజ్యాంగ హక్కుల గురించి తెలియదా? ఓవైపు తమ పార్టీ అధినేత రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకుని మరి రాజ్యాంగాన్ని కాపాడాలని అడుగుతున్నారు. మరోవైపు రాష్ట్రంలో మాత్రం హక్కులను అడగ వద్దని సీఎం రేవంత్ రెడ్డి ఆంక్షలు విధిస్తున్నారు.కొన్నిరోజుల క్రితం ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. ఆ కార్యక్రమంలో రాజకీయాలు, విద్యార్థి ఉద్యమాలు, విద్యార్థుల పాత్ర గురించి ప్రస్థావించారు. విద్యార్థులు విద్యార్థి సంఘాలలో పని చేయాలని, రాజకీయాలు గురించి ఆలోచించాలని, అప్పుడే మంచి రాజకీయాలు ఉంటాయని ప్రకటించారు. అన్ని భావాలపై చర్చలు ఉండాలని యూనివర్శిటీలలో ఈ రకమైన చర్చలు అవసరమని చెప్పారు. కానీ, ఆయన తన మాటలకు విరుద్ధంగా యూనివర్సిటీల స్వతంత్రను దెబ్బతిసే చర్యలకు తెరలేపారు.సెంట్రల్ యూనివర్సిటీలలో కనీసం విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాల గుర్తింపు ఎన్నికలు ఉంటాయి. మరి రాష్ట్ర యూనివర్సిటీలలో ఇలాంటి ఎన్నికలు లేవు. సమస్యలు పరిష్కారం కోసం ఎవరిని అడగాలి? ఎవరు ఆందోళన చేయకపోతే ఎవరు స్పందించి, పరిష్కారం చేస్తారు. ఈ విషయాలు రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు తెలియదా?ఇప్పుడిప్పుడే ఉన్నత విద్యలోకి అణగారిన వర్గాలు ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు వస్తున్నారు. ఈ విద్యార్థులు సమస్యలతో సహవాసం చేస్తున్నారు. ఈ విద్యార్థుల అభివృద్ధి కోసం బడ్జెట్లో ఎంతశాతం నిధులు ఇస్తున్నారు. ఈ వర్గాల విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు ఏంటి? నిధులు ఇవ్వకుండా, సరైన సౌకర్యాలు కల్పించకుండా, లైబ్రరీ సౌకర్యాలు ఇవ్వకుండా, మెస్ ఆధునికీకరణ చేయకుండా, నిర్లక్ష్యం చేస్తూ వచ్చారు. ప్రైవేటు విద్యాసంస్థల మాదిరిగా రెగ్యులర్ కోర్సులను, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో భారీగా ఫీజులను పెంచారు. అంతేకాకుండా కొన్ని కోర్సులను ఎత్తివేశారు. చాలా సంవత్సరాలు నుండి అధ్యాపకులను, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించకుండా కాలయాపన చేస్తున్నారు. దీంతో విద్యార్థులకు చాలా నష్టం జరుగుతోంది. ఈ చర్యలతో క్రింది వర్గాలకు ఉన్నత విద్య అందకుండా చేసి, ఆంక్షల పేరుతో వారిని విద్యకు దూరం చేసే కుట్రలు చేస్తున్నారు.చదువుకునే పరిస్థితి లేకుండా చేస్తే ప్రశ్నించకుండా, పోరాడకుండా ఎలా ఉంటారు? హాస్టల్స్‌లో త్రాగునీరు లేదు. నాణ్యమైన భోజనం లేదు. ఇటువంటి సందర్భాలో చాలా సార్లు అమ్మాయిలే రాస్తారోకో చేశారు. మరి పరిష్కరించారా? హస్టల్స్‌లో పెచ్చులు ఊడి విద్యార్థులు గాయాల పాలైతే, ఏ అధికారి పట్టించుకున్న దాఖలాలు లేవు. యూనివర్సిటీలో ఈ ఏడాది కాలంలో సీఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని సమస్యలను పరిష్కరించింది? మరి పేద వర్గాల విద్యార్థులు సక్రమంగా చదువుకోకుండా ఉన్నటువంటి ఆటంకాల గురించి ప్రశ్నించవద్దా? అడగవద్దా? అడిగితే యూనివర్సిటీ నిర్వహణకు ఆటంకం కలిగించినట్టుగా పరిగణిస్తారా?ప్రతిపక్ష నేతగా రేవంత్, కాంగ్రెస్ నేతలు ఎన్నికల వేళ యూనివర్సిటీకి వచ్చారు. విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర బడ్జెట్లో ఎందుకు నిధులను కేటాయించలేదు? ఖాళీగా ఉన్నటువంటి ప్రొఫెసర్ పోస్టులను ఎందుకు భర్తీ చేయటం లేదు? స్కాలర్షిప్స్‌ను విద్యార్థులకు ఎందుకు ఇవ్వటం లేదు? వీటికి సమాధానం చెప్పకుండా ఆంక్షలు విధించి, తమ హక్కులకోసం నిరసన తెలిపే విద్యార్థుల హక్కులను కాలరాసేందుకు మాత్రం ప్రయత్నం చేస్తున్నారు.యూనివర్సిటీలో సర్క్యులర్‌ను వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులు నిర్బంధిస్తున్నారు. బలప్రయోగంతో అక్రమంగా అరెస్టులు చేస్తున్నారు. ప్రభుత్వ ఉన్నత విద్యను ప్రైవేట్ పరం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయంగా కనిపిస్తుంది. అందుకే ఇటువంటి ప్రజావ్యతిరేక, విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంభిస్తుంది. కార్పొరేట్ శక్తుల నుండి నిధులను తీసుకొని మార్కెట్ అవసరాల కోసం స్కిల్ యూనివర్సిటీ తీసుకువచ్చారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూములను కార్పొరేట్ శక్తులకు విక్రయించాలని నిర్ణయించారు. ఇప్పటికైనా ఉస్మానియాలో విడుదల చేసిన సర్క్యులర్‌ని వెనక్కి తీసుకోవాలి. అంతేకాకుండా కాంగ్రెస్ ఇచ్చిన ప్రజాస్వామ్య పునరుదద్ధరణ హామీని నిలబెట్టుకోవాలి. అలాకాకుండా ఇలానే ప్రజా వ్యతిరేక పనులు చేస్తే, విద్యార్థుల- ప్రజల ప్రతిఘటనను ప్రభుత్వం ఎదురుకోక తప్పదు.

## అసెంబ్లీలో ఆసక్తిగా మారిన కూనంనేని వ్యాఖ్యలు

హైదరాబాద్, తెలంగాణ అసెంబ్లీలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాలలో చర్చకు దారితీశాయి. ఆయన ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురించి చేసిన వ్యాఖ్యలు విపరీతంగా ఆకర్షించాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. 'ఏ ఇజం లేదు.. టూరిజమే ముఖ్యం' అని ఆయన వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలు అప్పట్లో కోపాన్ని కలిగించినప్పటికీ.. పరిస్థితులను దృష్టిలో పెట్టుకుంటే.. ఖర్చు లేనిది ఏదైనా ఉంది అంటే అది టూరిజమే అని అన్నారు. తెలంగాణలో పర్యాటక ప్రాంతాలు అనేకం ఉన్నాయని.. వాటిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి కూనంనేని సూచించారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి కూనంనేని మరిన్ని సూచనలు చేశారు. ఆయన ప్రతిపాదించిన వాటిలో నేలకొండపల్లి, పాపికొండలు, నాగార్జునసాగర్ వంటి ప్రాంతాలను ప్రాధాన్యతతో అభివృద్ధి చేయాలని.. ఈ ప్రాంతాలను పర్యాటక

## జడ్పీటీసీ ఖాళీల భర్తీ తరవాతే ఎన్నిక

అమరావతి, ఉమ్మడి కడప జిల్లా.. జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నిక వివాదం ఇప్పుడు హైకోర్టు వరకు చేరింది.. జడ్పీ చైర్మన్ ఎన్నికను వాయిదా వేయాలంటూ గోపవరం జడ్పీటీసీ జయరాం రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కడప జిల్లాలో ఖాళీగా ఉన్న రెండు జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ నెల 27న జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఖాళీగా ఉన్న 2 స్థానాలకు ఎన్నికలు జరపకుండా చైర్మన్ ఎన్నిక జరపడం వల్ల తాను నష్టపోతున్నట్లు- అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తాను జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికలలో పోటీ- చేయనున్నానని.. ఖాళీగా ఉన్న స్థానాలకు ఎన్నికలు జరగకపోవడం వల్ల తనకు నష్టం జరుగుతున్నట్లు- ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఖాళీగా ఉన్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకుండా, జడ్పీ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వడంపై ఆయన సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.. జడ్పీ చైర్మన్ ఎన్నికపై ఎన్నికల సంఘం ఇచ్చిన నోటిఫికేషన్ ను వాయిదా వేయాలని అందులో పేర్కొన్నారు. టీ-డీపీ జడ్పీ చైర్మన్ రేస్ లో లేదని అంటూనే మరో ప్రక్క టీ-డీపీ జడ్పీటీసీ జయరాం రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేయడంపై మరోమారు ఉత్కంఠ నెలకొంది. అయితే, టీడీపీ జడ్పీటీసీ జయరాం రెడ్డి వేసిన పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరగనుంది..

## కొడాలి నానికి అస్వస్థత..ఆస్పత్రిలో చేరిక

హైదరాబాద్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కొడాలి నాని తీవ్ర అస్వస్థతకు గురయ్యారట.. హైదరాబాద్‌లో ఉన్న కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు.. ఛాతిలో నొప్పిరావడంతో.. గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే ఏఐజీ ఆస్పత్రికి తరలించారు.. ప్రస్తుతం ఏఐజీ ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. కొడాలి నాని గ్యాస్ట్రిక్ సమస్యతో ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యారని చెబుతున్నారు ఏఐజీ వైద్యులు.. కాగా, గతంలో గుండె సంబంధిత సమస్యలతో కొడాలి నాని ఇబ్బంది పడ్డారు.. దీంతో, ఇప్పుడు గ్యాస్ట్రిక్ సమస్యయేనా..? లేక మళ్లీ గుండెకు సంబంధించిన ఏదైనా ఇబ్బంది జరిగిందా? అనేది తేల్చేందుకు సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కాగా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉన్న కొడాలి నాని.. గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుస విజయాలు సాధించారు.. వైసీపీ ప్రభుత్వ హయాంలో.. వైఎస్ జగన్ తొలి కేబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.. జగన్ కేబినెట్ 2.0లో ఆయనకు మంత్రి పదవి దక్కలేదు.. ఇక, ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో కొడాలి నాని మరోసారి గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగినా ఓటమి పాలైన విషయం విదితమే..

## ఛాన్స్ కొట్టేసేందుకు కొందరి యత్నాలు..

హైదరాబాద్,రోజుకో అప్డేట్.. లీకుల మీద లీకులతో పదిహేను నెలలుగా తెలంగాణ క్యాబినెట్ విస్తరణ డైలీ ఎపిసోడ్‌గా కొనసాగుతోంది. ఇప్పుడు ఢిల్లీలో జరుగుతోన్న డెవలప్‌మెంట్స్‌ను బట్టి చూస్తే ఈ సారి మంత్రివర్గ విస్తరణ పక్కా అంటున్నారు. ఉగాది తర్వాత ఒకటి రెండ్రోజుల్లోనే కొత్త మంత్రుల ప్రమాణస్వీకారం ఉంటుందని చెబుతున్నారు.అయితే ఢిల్లీ వెళ్లిన హస్తం పార్టీ పెద్దలు రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా రకరకాల చర్చలు జరిపారట. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఆరు బెర్తుల్లో.. మొదటగా అధిష్టానం హామీ ఇచ్చినవారికి చోటు కల్పించాలని నిర్ణయించారట. అందులో భాగంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్‌తో పాటు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు బెర్తులు కన్ఫామ్ అయ్యాయని అంటున్నారు.ఇక మిగతా మూడు బెర్తులలో కూడా ఒకటి కచ్చితంగా బీసీలకు ఇవ్వాలని చూస్తున్నారు. రెండో బీసీ పేరు విషయంలో రకరకాల సమీకరణాల తర్వాత ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు అవకాశం దక్కబోతోందట. ఇప్పటికే నల్లగొండ జిల్లా నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రులుగా ఉండగా రాజగోపాల్‌రెడ్డికి అవకాశం దక్కనుంది.

ఐలయ్యకు అవకాశం ఇస్తే?

దీంతో ఒక జిల్లా నుంచి ముగ్గురు రెడ్లు ఉంటే క్యాస్ట్ ఈక్వేషన్స్ బట్టి చూస్తే రాంగ్ ఇండికేషన్స్ వెళ్లే ప్రమాదం ఉందని భావిస్తున్నారట. అందుకే అదే జిల్లా నుంచి బీర్ల ఐలయ్యకు మంత్రిగా ఛాన్స్ ఇవ్వాలని చూస్తున్నారని టాక్. అంతేకాదు ఐలయ్యకు అవకాశం ఇస్తే అతిపెద్ద సామాజికవర్గమైన యాదవ సామాజిక వర్గానికి చోటు కల్పించినట్లు అవుతుందని లెక్కలు వేసుకుంటున్నారట. దీంతో ఒక్క భర్తీతో రెండు ఈక్వేషన్స్ వర్కౌట్ చేసినట్లు అవుతుందని కాంగ్రెస్ పెద్దల ఆలోచనగా చెబుతున్నారు.ఇలా నాలుగు బెర్తులు ఖాయం కావడంతో మిగిలిన రెండు బెర్తుల విషయంలో ఒక దాని కోసం సీఎం రేవంత్ రెడ్డి గట్టి పట్టుబడుతున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు క్యాబినెట్‌లో ప్రాతినిధ్యం లేదు. దీంతో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి కచ్చితంగా అవకాశం ఇవ్వాలని సీఎం కోరుతున్నారట. సుదర్శన్‌రెడ్డి విషయంలో సీఎం చాలా సీరియస్‌గా ప్రయత్నాలు చేసి అధిష్టానాన్ని ఒప్పించినట్లు టాక్ నడుస్తోంది. సుదర్శన్‌రెడ్డి విషయంలో సీఎం సక్సెస్ కావడంతో..డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రేమ్‌సాగర్‌రావుకు మినిస్ట్రీ ఇవ్వాలని పట్టు పడుతున్నారట.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి గడ్డం వివేక్‌తో పాటు ప్రేమ్‌సాగర్‌రావుకు కూడా ఇవ్వాలని అందుకుదగ్గ ఈక్వేషన్స్‌ను కూడా భట్టి వివరించారట. భట్టి చెప్పిన వాటికి అధిష్టానం కన్విన్స్ అయ్యిందని..అందులో భాగంగా ప్రేమ్‌సాగర్‌రావుకు మంత్రివర్గంలో ఛాన్స్ దక్కనున్నట్లు గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. ఇలా మొత్తం మీద ఆరు బెర్తులకు ఆరుగురు పూర్తికావడంతో..మైనారిటీలకు ఛాన్స్ లేదనే టాక్ వస్తుంది. దీంతో మైనారిటీలకు అవకాశం కల్పించాలంటే ప్రస్తుతం ఉన్న మంత్రులలో ఒకరికి ఉద్వాసన పలికి మైనారిటీ కోటాలో అమీర్ అలీఖాన్‌కు ఛాన్స్ ఇవ్వొచ్చన్న చర్చ జరుగుతోంది.

మంత్రుల పోర్ట్ ఫోలియోలు కూడా మారుస్తారా?

మంత్రివర్గ విస్తరణతో పాటు పనితీరు ఆధారంగా మంత్రుల పోర్ట్ ఫోలియోలు కూడా మారుస్తారని అంటున్నారు. ప్రస్తుతం ఉన్న శాఖలతో పాటు సీఎం దగ్గరున్న శాఖలను కేటాయించే విషయంపై కూడా అధిష్టానం దగ్గర చర్చ జరిగిందట.సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన దగ్గరున్న శాఖలలో మార్పు చేయాలని కోరుతున్నారట.తన ఇరిగేషన్ శాఖను మార్చి రెవెన్యూశాఖ ఇవ్వాలని కోరుతున్నారట. రెవెన్యూశాఖ మంత్రిగా ఉన్న పొంగులేటికి..సీఎం దగ్గరున్న అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్ట్రీ ఇవ్వాలని చూస్తున్నారట. ఇరిగేషన్ శాఖను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఇస్తారని చర్చ జరుగుతోంది. ఇక అమాత్య బెర్తులు కన్ఫామ్ అని కాన్ఫిడెంట్‌గా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, గడ్డం వివేక్, వాకిట శ్రీహరి ముదిరాజ్‌లు కూడా ఏయే శాఖలు తీసుకుంటే బాగుంటుందనే దానిపై తమ సన్నిహితులతో చర్చిస్తున్నారట.తెలంగాణ క్యాబినెట్ విస్తరణ అంశం తుదిదశకు వచ్చినప్పటికీ ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. క్లైమాక్స్‌లో ఛాన్స్ కొట్టేసేందుకు కొందరు ట్రై చేస్తుంటే.. మంత్రిగా బెర్త్ కన్ఫామ్ అయినవారు శాఖలపై దృష్టి పెట్టారు.మరోవైపు సీనియర్ మంత్రులు కూడా తమ శాఖలను మార్పులు కోరుతున్నారు.ఇలా ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నా..కాంగ్రెస్ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది వేచి చూడాలి.

# ఉప ఎన్నికలు రావని చెప్పి రేవంత్ తప్పు చేశారా?



హైదరాబాద్,'ఉప ఎన్నికలు రావు' అంటూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. అసెంబ్లీలో మాట్లాడిన సందర్భంగా ఆయన నోటి నుంచి వచ్చిన వ్యాఖ్యలతో సీఎం చిక్కుల్లో పడ్డారంటూ వాదనలు వినిపిస్తున్నాయి. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు ఖాయమని.. అందుకు అనుగుణంగా సుప్రీంకోర్టు తీర్పు ఉంటుందన్న చర్చల వేళ.. ఉప ఎన్నికల అంశంపై విపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలను కోట్ చేస్తూ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.సుప్రీంకోర్టు పరిధిలో ఉన్న అంశంపై ముఖ్యమంత్రి ఎలా స్పందిస్తారని.. ఆయన ఈ తరహా వ్యాఖ్యలు సుప్రీం కోర్టు ఆగ్రహానికి గురి కాక తప్పదన్న చర్చ నడుస్తోంది. ఇలాంటి వేళ నిజంగానే ముఖ్యమంత్రి రేవంత్ చిక్కుల్లో పడనున్నారా? తన నోటి మాటలతో కోరి కష్టాల్ని తెచ్చుకుంటున్నారా? అన్నదిప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇంతకూ అసెంబ్లీని వేదికగా చేసుకొని సీఎం రేవంత్ ఏం మాట్లాడారు? ఏ సందర్భంలో ఉప ఎన్నికల ప్రస్తావన తెచ్చారు? కోర్టు పరిధిలో ఉన్న అంశాన్ని ఎలా ప్రస్తావిస్తారని ప్రశ్నిస్తున్నారు.బుధవారం హెూం.. పాలనాపరమైన పద్దుపై అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. 2014-2023 మధ్య కాలంలో విపక్ష ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ తమ పార్టీలో చేర్చుకుందని.. కొందరు మంత్రులు కూడా అయ్యారని.. వారెవరిపైనా అనర్హత వేటు పడలేదని గుర్తు చేశారు. 'అప్పటి నుంచి ఇప్పటి వరకు చట్టం.. న్యాయం.. రాజ్యాంగం మారలేదు. ఏ రాజ్యాంగం ప్రకారం ఉప ఎన్నికలు వస్తాయి? 2014-23 వరకు ఈ సభ అనుసరించిన విధానాల్నే మేమూ అనుసరిస్తాం. రూల్ బుక్ కూడా మారలేదు (తన చేతిలో ఉన్న రూల్ బుక్ ను చూపిస్తూ) వారు రాసిందే ఈ పుస్తకం. ఎలాంటి ఉప ఎన్నికలు రావు' అంటూ రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఒక పెద్దమనిషి ఉప ఎన్నికల్లో నేనే అభ్యర్థినని ప్రచారం చేసుకుంటున్నారంటూ.. "ఆయన పదవిలో ఉన్నప్పుడు మంచి పంచె కట్టుకొని తిరిగారు. అలా తిరిగితే పంచె పోతుందని అనాడే హెచ్చరించా. అలా చెప్పిన నెల రోజుల్లోనే ఆయన ఉప ముఖ్యమంత్రి పదవిని తీసేశారు. ఆ అమాయకుడే ఇప్పుడు వారంలో ఉప ఎన్నికలని తిరుగుతున్నారు' అంటూ వ్యాఖ్యానించారు.ఇదిలా ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ చేసిన ఉప ఎన్నికల వ్యాఖ్యల్ని మాజీ మంత్రి హరీశ్ రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశం సుప్రీంకోర్టులో ఉన్న నేపథ్యంలో ఎలా మాట్లాడతారు? అంటూ ప్రశ్నిస్తున్నారు. అయితే.. దీనికి ముఖ్యమంత్రి క్లారిటీ ఇచ్చేశారు. అసెంబ్లీ లోపల మాట్లాడేందుకు సభ నుంచి రక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. అన్ని ఆలోచించుకొని.. న్యాయ నిపుణుల సలహా తీసుకొని ఉంటారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఏదైనా బహిరంగ సభలోనో.. లేదంటే ఏదైనా మీడియాతో మాట్లాడిన సందర్భంలో ఈ వ్యాఖ్యలు చేసి ఉంటే చిక్కుల్లో పడి ఉండేవారంటున్నారు. ఇప్పటికి ఒక చిక్కు ఉందని చెప్పాలి. ఉప ఎన్నికలు రావన్న సీఎం రేవంత్ వ్యాఖ్యలపై.. సుప్రీం కోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసే ఛాన్సు ఉందంటున్నారు. అయితే.. ఉప ఎన్నికలు వస్తాయన్న సందేహంతో ప్రభుత్వంపై పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించేందుకు వీలుగా సీఎం రేవంత్ కాస్తంత రిస్కు తీసుకున్నారన్న మాట వినిపిస్తోంది.

# త్వరలోనే స్థానిక ఎన్నికలంటూ ప్రచారం



హైదరాబాద్, త్వరలోనే స్థానిక ఎన్నికలంటూ ప్రచారం సాగుతోంది. అలాగే మంత్రివర్గ విస్తరణ కూడా జరుగనుందని ప్రచారం సాగుతోంది. అనేక హామీలను అమలు చేశామని చెప్పుకుంటున్న అధికార కాంగ్రెస్ స్థానిక ఎన్నికలను నిర్వహించేందుకు సమాయత్తం అవుతోంది. మొన్నటి ఫిబ్రవరిలో అని ఊరించారు. బిసి, ఎస్సీ రిజర్వేలషన్లపై హామీలను నెరవేర్చామని అంటున్నారు. పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడే ఎన్నికలకు వెళ్లాలని చూస్తోంది. ఇప్పుడు రాజకీయ వాతావరణం తమకు అనుకూలంగా ఉందని అన్ని పార్టీలు భావిస్తున్నాయి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందన్న భావనలో బిఆర్ఎస్, బిజెపి నేతలు ఉన్నారు. అందుకే ఏప్రిల్, మేలో స్థానిక ఎన్నికలు వస్తే ఎదుర్కోవడానికి ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్దం చేస్తున్నాయి. మండుటెండలు తెలంగాణతో పాటు ఎపిలోనూ వివిధ పార్టీల కార్యకర్త లకు పరీక్ష పెట్టబోన్నాయి. అన్ని పార్టీలు కూడా ఆందోళనలకు సిద్దం అవుతున్నాయి. స్థానపిక ఎన్నికలు రాబోతున్న తరుణంలో అందుకు అనుగుణంగా రాజకీయ పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. ఇందుకోసంవివిధ కార్యక్రమాలను రూపొందించుకుంటున్నాయి. వచ్చే నెలలో బిఆర్ఎస్ వార్షికోత్సవం ఉంది. అలాగే కెటిఆర్ పాదయాత్రను ప్రకటించారు. కాంగ్రెస్ కూడా ప్రజల్లోకి వెళ్లాలని యోచిస్తోంది. ఎపిలో టిడిపి కూడా అసెంబ్లీ సమావేశాలు ముగియడంతో పలు కార్యక్రమాలు చేయనుంది. ఈ క్రమంలో పార్టీల్లో ఉన్న కార్యకర్తలంతా ఎండల్లో పడి పోరాడాల్సి ఉంటుంది. ఎండలు ఆందోళనకరంగా పెరుగుతున్న దశలో పార్టీల కార్యక్రమాలుమరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రజలు ఇంటిపట్టున ఉండి దూరంగా ఉందా మనుకున్నా రాజకీయాల కారణంగా బయటకు రాక తప్పని పరిస్థితులు వస్తున్నాయి. వరుస ఆందోళనతో అధికార పార్టీతో పాటు అనేక పార్టీల కార్యకర్తలు నానాయాతన పడుతున్నారు. మార్చి ఎండలే కదా అని సర్దుకున్నా ఇప్పుడు మండుటెడల్లో ఆందోళనలకు దిగాల్సి వస్తోంది. ఎక్కడ వెనకబడి పోతామో అన్న భయంతో నేతలు కార్యకర్తలను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు. దీనికితోడు రేపటి రాజకీయ పోరాటాలకు ఇప్పటి నుంచే అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాలు రూపొందిస్తున్నాయి. అన్ని పార్టీలు మళ్లీ పోటీకి సమాయత్త మవుతున్నాయి. స్థానిక గెలుపు గుర్రాలను బరిలో దించి పాగా వేసేందుకు వ్యూహారచన చేస్తున్నాయి. ఇప్పటి నుంచే పట్టుపెంచు కునేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు ఎవరికి వారు అంచనాలు వేస్తున్నారు. ఆయా పార్టీల అధిష్ఠానాలు రాబోయే ఎన్నికలపై ప్రత్యేక దృష్టిపెట్టాయి. మరోవైపు ఎండలతో కార్యకర్తలు వాపోతున్నారు. వేసవిని తలచుకుంటేనే భయం వేస్తోందని అంటున్నారు. మొత్తంగా రాజకీయాపార్టీలు తమాందోళనా కార్యక్రమాలతో ఎండలకు మించి పరీక్ష పెడుతున్నాయి. మళ్లీ పార్టీల హడావిడితో తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే ఎన్నికల వేడి మొదలు కానుంది. సర్పంచ్ ఎన్నికలంటే జిల్లాల్లో రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కుతోంది. వామపక్ష నేతలు కూడా మెల్లగా తమ గళాన్ని పెంచారు. ఒకేసారి అన్ని పార్టీలు రోడ్లపైకి వస్తుండడంతో రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి. అధికార పార్టీకి ధీటుగానే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్, బీజేపీలు సిద్ధమవుతు న్నాయి. రాష్ట్ర నేతలు, మంత్రులు కావాలనే కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. పోటీగా జిల్లాల్లో సమావేశాలు నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రెండు పార్టీల నేతలు రైతులను మోసం చేసాయని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు. మొత్తంగా అన్ని పార్టీల కార్యకర్తలు రానున్న ఎన్నికలు ఎండలను లెక్క చేయకుండా రోడ్డెక్కాల్సిన ఆగత్యం ఏర్పడింది.

# కేసీఆర్ కి అర్ధం అయింది...జగన్ కి అర్ధమవుతోందా ?

హైదరాబాద్,తెలుగు నాట బలంగా వేళ్ళూనుకోవాలని జాతీయ పార్టీ బీజేపీ భావిస్తోంది. బీజేపీకి ప్రాంతీయ పార్టీలు అవరోధంగా ఉంటున్నాయి. దేశంలో ప్రాంతీయ పార్టీలు పెద్ద ఎత్తున పుట్టుకుని రావడానికి కారణం కాంగ్రెస్ అయితే వాటిని నెమ్మదిగా బలహీనం చేయడమే బీజేపీ టార్గెట్ గా ఉంది. యూపీలో బీఎస్పీ పూర్వం ప్రభావాన్ని చూపించలేకపోతోంది.ములాయం సింగ్ యాదవ్ ఉన్నప్పటి కంటే అఖిలేష్ యాదవ్ నాయకత్వంలో సమాజ్ వాద్ పార్టీ అంత బలంగా కనిపించడం లేదు అని అంటున్నారు. వరసగా రెండు సార్లు ఆ పార్టీని విపక్షంలో కూర్చోబెట్టేసింది బీజేపీ. ఇక ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ పార్టీని నిన్నటి ఎన్నికల్లో ఓడించింది. మహారాష్ట్రలో బాల్ థాక్రే కాలంలో పులిలా ఉన్న శివసేనను బొమ్మ పులిగా మార్చేసింది బీజేపీ. మరాఠా యోధుడిగా ముద్రపడిన శరద్ పవార్ పార్టీ ఎన్సీపీని వీక్ చేసి పారేసింది.పశ్చిమ బెంగాల్ లో మమతా బెనర్జీ తృణమూల్ కాంగ్రెస్ ని కూడా గట్టిగానే టార్గెట్ చేస్తోంది. బీహార్ లో ఆర్జేడీని ఈసారి అధికారంలోకి రానీయకుండా చేయడానికి సర్వశక్తులు ఒడ్డుతోంది. కర్ణాటకలో జేడీఎస్ రాజకీయం పలచబడిపోయి బీజేపీ పొత్తులో ఉంది. తమిళనాడులో చూస్తే బలమైన డీఎంకే మీద ఇపుడు కమలం పార్టీ ఫుల్ ఫోకస్ పెట్టేసింది.ఇక తెలుగు నాట చూస్తే అత్యంత బలంగా ఉన్న తెలుగుదేశాన్ని మిత్రపక్షంగా చేసుకుంది. జనసేనను నమ్మకమైన నేస్తంగా మార్చుకుంది. ఇపుడు తక్షణ కర్తవ్యం రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న బీఆర్ఎస్ వైసీపీలను వీక్ చేయడం. అపుడే ఆ పొలిటికల్ స్లాట్ లోకి బీజేపీ రాగలుగుతుంది అన్న విశ్లేషణలు ఉన్నాయి.ఈ నేపథ్యంలోనే ఈ మధ్య బీఆర్ఎస్ నుంచి రెండు కీలక పరిణామాలు సంభవించాయని అంటున్నారు. అందులో మొదటిది చెన్నైలో జరిగిన ఇండియా కూటమి కీలక భాగస్వామి అయిన డీఎంకే నిర్వహించిన డీలిమిటేషన్ మీటింగ్ కి బీఆర్ఎస్ హాజరైంది. ఆ విధంగా బీజేపీ వ్యతిరేక కూటమిలో చేరినట్లుగా సంకేతాలు ఇచ్చింది.మరో వైపు చూస్తే కేసీఆర్ బీజేపీని నేరుగా విమర్శించకుండా పొత్తుల గురించి చంద్రబాబు మీద విమర్శలు చేశారు. పొత్తులతో ఆయన ఏపీలో గెలిచారు అని సెటైర్లు వేశారు. దీని పరమార్ధం ఏంటి అంటే తెలంగాణాలో ఎన్డీయే కూటమి కడితే టీడీపీని టార్గెట్ చేయడం



ద్వారా సెంటిమెంట్ అస్త్రాన్ని తీస్తామని పరోక్షంగా బీజేపీకి చెప్పడమే అని అంటున్నారు.ఒక విధంగా చూస్తే కేసీఆర్ బీజేపీ రాజకీయ అవకాశాలను ఆశలను సరిగ్గానే అర్ధం చేసుకుని తగినట్లుగా వ్యవహరిస్తున్నారు అని అంటున్నారు. మరి అదే ఏపీలో చూస్తే వైసీపీ అధినాయకత్వం ఏ విధంగా బీజేపీ విషయంలో ఆలోచిస్తోంది అన్నది అర్ధం కావడంలేదు అనే అంటున్నారు.ఏపీలో చూస్తే కనుక ఎన్డీయే కూటమి బలంగా ఉంది. ఎంతలా అంటే 2029లో కూడా ఇవే పొత్తులను కొనసాగించేలా. మరి వైసీపీకి ఇంకా బీజేపీ మీద ఆశలు ఉన్నాయా అన్నదే ఒక చర్చగా ఉంది. స్టాలిన్ చెన్నైలో నిర్వహించిన మీటింగ్ కి వైసీపీ వెళ్ళలేదు. ఆ విధంగా వైసీపీ ఏ విధమైన సంకేతాలు ఇచ్చింది అన్నది కూడా రాజకీయ విశ్లేషణలు చేస్తున్నారు.బీజేపీ ఒకేసారి అటు కేసీఆర్ ఇటు జగన్ లను టార్గెట్ గా చేసుకుని పావులు కదుపుతోంది అని అంటున్నారు. బీఆర్ఎస్ అయితే ఇండియా కూటమి వైపే అన్నట్లుగా సంకేతాలు ఇచ్చింది. వైసీపీ ఎటూ తేల్చుకోలేకపోతోంది అని అంటున్నారు. ఇపుడు లిక్కర్ స్కాం విషయంలో కనుక బీజేపీ మార్క్ యాక్షన్ స్టార్ట్ అయితే కచ్చితంగా వైసీపీకి అన్నీ అర్ధం అవుతాయని అంటున్నారు. చూడాలి మరి కేంద్రం ఈ విషయంలో ఎలా ముందుకు అడుగులు వేస్తుందో. వైసీపీ న్యూట్రల్ స్టాండ్ వెనక ఏ రకమైన అర్ధాలు ఉన్నాయన్నది కూడా తెలుస్తుంది అని అంటున్నారు.

# కూటమిపై వాళ్లలో తీవ్ర వ్యతిరేకత!




విజయవాడ:కాలం కలిసి రాకపోతే, తాడు పామై కరుస్తుందని పెద్దలు ఊరికే చెప్పలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పరిస్థితి కూడా రోజురోజుకూ అలా తయారవుతోంది. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో అన్ని కులాలు, మతాలకు చెందిన ఓటర్లు కూటమికి అండగా నిలిచారు. బీజేపీతో పొత్తులో ఉన్నప్పటికీ మరీ ముఖ్యంగా క్రిస్టియన్లు, ముస్లింలు టీడీపీ, జనసేన పార్టీలకు గంపగుత్తగా ఓట్లు వేశారు. కానీ పది నెలల పాలనకే ఆ రెండు మతాల్లో వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోంది.వక్ఫ్‌బిల్లుకు మద్దతు ఇవ్వడంతో ముస్లింలు, అలాగే తాజాగా పాస్టర్ ప్రవీణ్ ఆకస్మిక మృతితో క్రిస్టియన్ సమాజం కూటమి ప్రభుత్వంపై రగిలిపోతోంది. పాస్టర్ ప్రవీణ్‌కుమార్‌కు క్రిస్టియన్ సమాజంలో మంచి పేరు వుంది. ఆయనకు పెద్ద సంఖ్యలో అభిమానులున్నారు. వివాద రహితుడిగా పేరుంది. అలాంటి వ్యక్తి మృతి అనుమానాస్పదం కావడం చర్చనీయాంశమైంది. యాక్సిడెంట్ అని ప్రభుత్వం చెబుతుండగా, ఇన్సిడెంట్ అని క్రైస్తవ సమాజం ఆరోపిస్తోంది.ఎవరినో రక్షించడానికి వాస్తవాల్ని మరుగు పరుస్తోందని, దేవుడు క్షమించడంటూ కూటమి ప్రభుత్వంపై క్రిస్టియన్లు శాపనార్థాలు పెడుతున్నారు. అలాగే ముస్లింలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న వక్ఫ్ బిల్లుకు టీడీపీ-జనసేన మద్దతు ఇవ్వడాన్ని ముస్లిం సమాజం నిరసిస్తోంది. ఆ బిల్లుకు సానుకూలంగా టీడీపీ-జనసేన ఉండడంతో ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ విందుకు కూడా వెళ్లకూడదని మెజార్టీ ముస్లింల భావన. అయితే కూటమి అధికారంలో వుండడంతో సహజంగానే అయిష్టంగా అయినా కొందరు ముస్లింలు వస్తారని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారు.కానీ రాజకీయంగా రానున్న రోజుల్లో ఈ రెండు మతాల నుంచి వ్యతిరేకత తప్పదనే భయం కూటమికి పట్టుకుంది. కాలం తీసుకొస్తున్న మార్పుల్ని కూటమి జాగ్రత్తగా గమనించి, అందుకు తగ్గట్టు నిర్ణయాలు తీసుకుంటే సరేసరి, లేదంటే ఫలితాల గురించి ఇప్పుడే మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు. వ్యతిరేకతకు మాత్రం బీజం పడిందని చెప్పక తప్పదు.

# ఒకే కుటుంబంలో నాలుగు పదవులా? ఇదేం న్యాయం?

హైదరాబాద్,తెలంగాణ కేబినెట్ విస్తరణ సామాజిక వర్గాల మధ్య చిచ్చు పెడుతోంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి ఆశిస్తున్నా, ఆ పదవి ఇవ్వాలా, వద్దా? అనే విషయంపై పార్టీ నాయకత్వం తర్జనభర్జన పడుతున్నట్లు సమాచారం. రెడ్డి సామాజిక వర్గం నుంచి సీనియర్లు పదవులు ఆశిస్తుండగా, ఒకే కుటుంబంలోని అన్నదమ్ములు మంత్రులు అవడమా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికే మంత్రిగా ఉన్నారు. అయితే, ఆయన తమ్ముడు రాజగోపాల్ రెడ్డికి కూడా మంత్రి పదవి ఇస్తే, అన్నదమ్ములకు పదవులు ఇచ్చినట్లవుతుంది. దీనికి రెడ్డి సామాజికవర్గమే వ్యతిరేకించే అవకాశం ఉంది. అసంతృప్తి గళం వినిపించే ప్రమాదం ఉంది. కాబట్టి రాజగోపాల్ రెడ్డికి పదవి ఇస్తారో, ఇవ్వరో చెప్పలేం.ఇలాంటి సమస్య చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ విషయంలోనూ తలెత్తింది. ఇది మాల, మాదిగ సామాజిక వర్గాల మధ్య చిచ్చు పెట్టేలా తయారైంది. భర్తీ చేయబోతున్న నాలుగు మంత్రి పదవుల్లో ఒకటి ఎస్సీ మాల సామాజిక వర్గానికి ఇవ్వాలని నిర్ణయించారు. వివేక్ ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారు.ఆయనకు మంత్రి పదవి ఇవ్వాలనే యోచనను మాదిగ సామాజిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇందుకు ఓ కారణం ఉంది. వివేక్ ఎమ్మెల్యే, ఆయన సోదరుడు వినోద్ ఎమ్మెల్యే. అదే కుటుంబంలోని గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి ఎంపీ. అంటే ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చట్టసభల్లో ఉన్నారు. ఇప్పుడు వివేక్‌కు మంత్రి పదవి ఇస్తే, ఒకే కుటుంబంలో నాలుగు పదవులు ఇచ్చినట్లవుతుంది.ఇది న్యాయం కాదని మాదిగలు వాదిస్తున్నారు.



వివేక్‌కు మంత్రి పదవి ఇస్తే ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటికే మాలలకు చాలా పదవులు ఇచ్చారని, మళ్లీ వారికే పదవులు ఇస్తే ఎలా? అని ప్రశ్నిస్తున్నారు. దీంతో మాదిగ ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లనున్నట్లు సమాచారం. ఇప్పటికే మెయిల్ ద్వారా కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్‌లకు ఎమ్మెల్యేలు లేఖలు పంపారు.ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేల్, కాలే యాదయ్యలు.. కేబినెట్‌లో తమ వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కాబట్టి వివేక్‌కు మంత్రి పదవి ఇవ్వడంలో అధిష్టానం పునరాలోచిస్తుందా?

# 15 ఏళ్లు కలిసి వుంటామంటూనే.. కలహాల కాపురం!



అమరావతి,ఇంకా 15 ఏళ్ల పాటు చంద్రబాబుతో కలిసి రాజకీయ ప్రయాణం సాగిస్తానని డిప్యూటీ సీఎం, జనసేనాని పవన్‌కల్యాణ్ పదేపదే చెబుతుంటారు. మరోవైపు కూటమిలో పైకి కనిపించని కలహాలు ఉన్నట్టు వాళ్ల వ్యవహారాలు చెబుతుంటాయి. రెండురోజుల పాటు కలెక్టర్లతో ప్రభుత్వం సదస్సు నిర్వహించింది. ఈ సదస్సులో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కనిపించలేదు. అంతకు ముందు, నిర్వహించిన సదస్సులో మాత్రం పవన్‌కల్యాణ్ అన్నీ తానై దిశానిర్దేశం చేశారు.ఇప్పుడేమో ఆయన ఆచూకీ లేకపోవడంతో చర్చకు తెరలేచింది. కూటమిలో అసలేం జరుగుతోందని వాళ్లలో వాళ్లే మాట్లాడుకునే పరిస్థితి. టీడీపీతో సంబంధం లేకుండా తన అన్న నాగబాబును జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా పవన్‌కల్యాణ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తన అన్నకు ఎమ్మెల్సీ పదవి వద్దని, కేవలం కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తే చాలని చంద్రబాబుతో పవన్ అన్నట్టు టీడీపీ అనుకూల మీడియా రాసింది. అదే రోజు పంతం పట్టి మరీ పవన్‌కల్యాణ్ తన అన్నను నామినేషన్ వేయడానికి సిద్ధం కావాలని ఆదేశించడంకూటమిలో ఏదో జరుగుతుందనే ఆలోచనకు బీజం వేసింది.అలాగే పిఠాపురంలో రోజురోజుకూ టీడీపీ-జనసేన మధ్య యవ్వారం రచ్చకు దారి తీస్తోంది. పవన్ గెలుపులో టీడీపీ పాత్రే లేదన్నట్టు జనసేన నాయకుడు నాగబాబు మాట్లాడ్డం ఆ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. దీంతో తాడోపేడో తేల్చుకోవాలనే వరకూ పిఠాపురంలో రాజకీయం నడుస్తోంది. వాటర్‌ప్లాంట్ ఓపెనింగ్‌కు వర్మను ఆహ్వానించకపోవడంతో జనసేనతో టీడీపీ కార్యకర్తలు గొడవపడ్డారు. పరస్పరం నెట్టుకునే వరకూ నిన్న వెళ్లారు.ఈ పరిణామాలన్నీ చూడడానికి చిన్నవిగా కనిపిస్తున్నప్పటికీ, రోజులు గడిచేకొద్దీ సరిదిద్దడానికి వీల్లేని స్థాయికి చేరుకుంటాయి. మొగ్గదశలోనే విభేదాల్ని పరిష్కరించుకోవాలని టీడీపీ, జనసేన నాయకులు అనుకోవడం లేదు. పిఠాపురంలో వర్మను పరోక్షంగా టీడీపీ ఎగోస్తోందని పవన్‌కల్యాణ్‌తో పాటు జనసేన నాయకులు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు. వర్మ కూడా ఈ దఫా తానేంటో పవన్‌కల్యాణ్‌కు రుచి చూపించాలనే కసితో జనంలోకి వెళుతున్నారు.అయితే పైకి మాత్రం చంద్రబాబు, పవన్‌కల్యాణ్ పాలునీళ్లలా కలిసిపోయినట్టు కనిపిస్తున్నారు. కానీ ఒకరిని, మరొకరు నమ్మే పరిస్థితి లేదు. పవన్‌కల్యాణ్‌కు రాజకీయ నిబద్ధత లేదని, ఆయన ఎప్పుడు ఎలా వ్యవహరిస్తారో చెప్పలేమని, అందుకే మన జాగ్రత్తలో మనం వుండాలని టీడీపీ నేతల భావన. పవన్‌కల్యాణ్ కలెక్టర్ల సదస్సుకు ఎందుకు వెళ్లలేదో బలమైన కారణం చెప్పరు. ఇదే అని కాదు, అనారోగ్యమంటూ ఒక్కోసారి కేబినెట్ సమావేశానికి కూడా ఆయన వెళ్లరు. మరోవైపు సనాతన ధర్మం అంటూ దక్షిణాది రాష్ట్రాల్లోని ఆలయాల సందర్శనకు వెళ్తుంటారు. కూటమిలో అసలేం జరుగుతున్నదో వాళ్లకే తెలియాలి.

## ఇసుక అక్రమ రవాణాకు చెక్

కరీంనగర్,ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై దొంగతనం కేసులు నమోదు చేస్తామని మైనింగ్ అధికారులు స్పష్టం చేశారు. పట్టుబడిన వాహనాల డ్రైవర్లు, యజమానులపై కూడా కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇసుకను అక్రమంగా నిల్వ చేయొద్దనీ, అలా చేస్తే సంబంధిత భూ యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఇసుక రవాణా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించి, ఇసుక నిల్వలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గతంలో ఇసుక నిల్వలపై గడ్డి కప్పి ఉంచేవారని, ప్రస్తుతం ఎవరికీ అనుమానం రాకుండా ఇసుకపై ఎర్రమట్టి నింపుతున్నారని చెప్పారు. స్పెషల్ బ్రాంచ్, టాస్క్‌ఫోర్స్, క్యూఆర్‌టీ విభాగాలతో ప్రత్యేక

# ఉపాధి కూలీలకు అండ..పని క్షేత్రాల్లో రక్షణ చర్యలు

నిజామాబాద్, జిల్లాలో వేసవి నిబంధనలతో ఉపాధిహామీ పనులను చేపడుతున్నారు. పూర్తి రక్షణ చర్యలతో పనులకు హాజరయ్యేలా డీఆర్‌డీవో అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. మరోవైపు ఎండల ప్రభావం అధికంగా ఉండడంతో కూలీలు పనిచేసే ప్రాంతాల్లో వసతులు కల్పిస్తున్నారు. నీడతో పాటు మంచినీటి సదుపాయం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామసభల్లో గుర్తించిన పనులను చేపడుతూ స్థానికులకు ఉపాధి కల్పిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఉపాధిహామీ పథకంలో భాగంగా నీటిగుంటలు, ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకం, కందకాలు, చెక్‌డ్యాం కాలువల్లో పూడికతీత పనులు ఊటకుంటలు, టేకు నర్సరీలు, కిచెన్ షెడ్లు, గడ్డి పెంపకం, పశువుల నీటి తొట్టెలు, పండ్లతోటల పెంపకం, డంపిగ్‌యార్డులు, మరుగుదొడ్ల నిర్మాణం, నీటి నిల్వలకు సంబంధించిన పనులు, ప్రభుత్వ పాఠశాలలో వంటశాలల నిర్మాణాలను చేపడుతారు.కూలీల సంఖ్యను మరింత పెంచేందుకు ఎంపీడీవోలు, ఉపాధిహామీ ఏపీవోలు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పనుల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కూలీలకు పనిరోజులు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందుకోసం అధికారులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు గ్రామాల్లో పర్యటిస్తూ పనులను పర్యవేక్షిస్తాయి. జూన్‌నాటికి నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అధికారులు అంటున్నారు. పేదలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంలో కేంద్రం ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతోంది. వేసవిలో గ్రామాల్లోని పేదలు వ్యవసాయ కూలీలు పనులు లేకపోవడంతో ఎక్కువ మంది ఉపాధిహామీ పనులపై ఆధారపడుతున్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com